ప్రజాశక్తి
ఆదివారం 27 అక్టోబర్ 2024
8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

మద్యంపై ఆగ్రహం

- చావుల మదుం, భూపేష్ నగర్‌ల్లో కొనసాగిన ఆందోళనలు
- తమ ప్రాంతాల్లో దుకాణాలు పెట్టొద్దని డిమాండ్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మద్యంపై విశాఖ నగరంలో పలుచోట్ల యుద్ధం కొనసాగుతూనే ఉంది. చావుల మధుం సమీపంలోని 34వ వార్డులో అదనంగా మద్యం షాపు ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ ఆ ప్రాంతం మహిళలు చేపట్టిన ఆందోళన శనివారానికి తొమ్మిదో రోజుకు చేరింది. వారి పోరాటానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ మాట్లాడుతూ జనావాసాల మధ్య మద్యం దుకాణం తగదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దేవాలయాలకు వంద మీటర్లలోపు మద్యం దుకాణం ఉండరాదన్నారు. ఈసరికే ఈ ప్రాంతంలో రెండు బార్లు, రెండు మద్యం దుకాణాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు మరొక మద్యం దుకాణం ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణం దుకాణ ఏర్పాటు నుంచి వెనక్కు తగ్గాలన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఎక్సైజ్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



చావుల మధుం వద్ద స్థానికుల నిరసనకు మద్దతు తెలిపిన విద్యార్థులు

పంది మెట్ట జంక్షన్‌లో జనావాసాల మధ్య మద్యం షాపు వద్దని ఐద్వా జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన శనివారమూ కొనసాగింది. ఐద్వా నాయకురాలు కె.మణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్తిగా నివాస గృహాల మధ్య కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వంలో కొత్తగా మద్యం షాపు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ముత్యాలమ్మ దేవాలయానికి సమీపంలో మద్యం షాపును ఇలా ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత మహిళలు పాల్గొన్నారు.



పంది మెట్ట వద్ద నిరసన తెలుపుతున్న మహిళలు



రసవత్తరంగా సాగుతున్న మ్యాచ్

విశాఖలో రంజీ సందడి

తొలిరోజు ఇన్నింగ్స్‌లో హిమాచల్ ప్రదేశ్‌పై 295 పరుగులు చేసిన ఆంధ్ర

ప్రజాశక్తి - మధురవాడ : ఆంధ్ర, హిమాచల్ ప్రదేశ్ గ్రూప్ - బి రంజీ ట్రోఫీ మ్యాచ్ శనివారం విశాఖ నగర పరిధి పిఎం.పాలెంలోని ఎసిఎ - విడిసిఎ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఉత్సాహపూరిత వాతావరణంలో ఆరంభమైంది. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన మ్యాచ్‌లో ముందుగా టాస్ గెలిచి హిమాచల్ ప్రదేశ్ బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ బరిలోకి దిగిన ఆంధ్ర జట్టు తొలి రోజు ఇన్నింగ్స్‌లో గడిచిన 80 ఓవర్లకు 295 పరుగులు చేసి ఆరు వికెట్లు కోల్పోయింది. ముందుగా మిగతా 2లో..

జిల్లా అధికారులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లా రెవెన్యూ అధికారి, అదనపు జిల్లా మెజిస్ట్రేట్‌గా బిహెచ్.భవానీ శంకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ నెల 24న భవాని శంకర్‌ను విశాఖ జిల్లా రెవెన్యూ అధికారిగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయన శనివారం విశాఖ జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్ నుండి భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

ఆసుపత్రుల్లో కలెక్టర్ తనిఖీలు

వార్త 2లో..

ఇసుక వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

వార్త 5లో..

లే ఆఫ్ ఎత్తివేయాలని అభిజిత్ కార్మికుల నిరసన

వార్త 5లో..

గిరిజన గ్రామాలను ఐదో షెడ్యూల్‌లో చేర్చాలి

సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

ప్రజాశక్తి - చోడవరం : మాడుగుల మండలంలో అత్యధిక గిరిజన గ్రామాలు ఉన్నాయని, వాటిని ఐదో షెడ్యూల్‌లో చేర్చాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. శనివారం శంకరం గ్రామంలో సిపిఎం మాడుగుల మండల మహాసభ పార్టీ మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన లోకనాథం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్నతో కలిసి మాట్లాడారు. మాడుగుల మండలాన్ని అన్ని విధాలా సమగ్రాభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. పెద్దేరు ఎడమ కాలువ 4 ఎల్ఎ ద్వారా ఏడు గిరిజన గ్రామాలకు సాగునీరు అందిస్తామని భూసేకరణ చేసి నేటికీ గిరిజనులకు సాగునీరు అందించలేదన్నారు. ఉరకగెడ్డ పునరావాస గిరిజనులకు ఆర్ఆర్ ప్యాకేజీ ద్వారా నష్ట పరిహారం చెల్లించాలని, మండలంలోని అన్ని గిరిజన గ్రామాలకు లింక్ రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. పోడు పారెస్టు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఉరలోవ కొండచుట్టూ పట్టాలు ఇచ్చిన వారందరికీ ఆన్లైన్ ప్రక్రియ పూర్తిచేయాలని, గ్రానైట్ తవ్వకాల వల్ల నష్టపోయిన గిరిజన గ్రామాలకు పరిహారం చెల్లించాలని, రోడ్లు, మంచి నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అసైన్డ్ చట్ట సవరణ చట్టాన్ని రద్దు చేసి అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను తిరిగి పేదలకు అప్పగించాలన్నారు. ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇవ్వాలని, దళిత పేటలను అభివృద్ధి చేయాలని కోరారు. జీడి పిక్కలకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మాడుగుల మీదుగా పాడేరుకు బస్సులు నడపాలని కోరారు. రాత్రిపూట మాడుగులలో బస్సులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, గవర్నమెంట్ ఐటిఐ, పాలిటెక్నిక్, స్కిల్ డవలప్‌మెంట్ మిగతా 2లో..



మాట్లాడుతున్న లోకనాథం

నాతయ్యపాలెం / గంభీరం / దేశపాత్రునిపాలెం
శివకాశి అయ్యన్ బాణాసంచా షోరూమ్
షీలానగర్: NH-5, మార్బుల్ షాప్ ఎదురుగా, నాతయ్యపాలెం, BHPV పోస్ట్, విశాఖపట్నం
గంభీరం: పైడా కాలేజి ఎదురుగా, శశి కాలేజి రోడ్, గంభీరం, విశాఖపట్నం
దేశపాత్రునిపాలెం: పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా
అయ్యన్ గ్రీన్ క్రాకర్స్ అమ్మబడును
AYYAN'S GREEN CRAKERS AVAILABLE
COMPANY FRESH ITEM · GENUINE RATES
BUNNY BRAND FANCY FIREWORKS
SIVAKASI'S Ayyan'S FIRE WORKS
For Rates Visit: www.vizagayyan.in
NH-5, Opp. Marble Shop, Natayyapalem, SHEELANAGAR, Vizag-12.
Opp. Pydah College, Sasi College Road, GAMBHIRAM, Vizag.
Paravada Mandalam, DESAPATRUNIPALEM, Anakapalli Dist.

మొదటి పేజీ తరువాయి..

గిరిజన గ్రామాలను ఐదో షెడ్యూల్‌లో చేర్చాలి

సెంటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఉన్న మాడుగుల ప్రభుత్వాసుపత్రిని వెంటనే పూర్తి చేసి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని, కాయగూరల రైతులకు రైతు బజారు ఏర్పాటు చేయాలని అన్నారు. బిసి, ఎస్‌టి హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఏడుగురుతో సిపిఎం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా ఇరట నరసింహమూర్తి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కె.భవాని, మువ్వల జాని, సీతా వెంకటరావు, దాసు, మత్స్యరాజు, వంతల కేశవరావు, కె.విజయశాంతి పాల్గొన్నారు.

విశాఖలో రంజీ సందడి

దిగిన ఓపెనర్ బ్యాట్స్‌మ్యాన్లు అంతగా రాణించలేక తక్కువ పరుగులకే వికెట్లు కోల్పోయారు. మిడిల్ ఆర్డర్‌లో దిగిన కెప్టెన్ ఎస్‌కె.రషీద్ 132 బంతుల్లో 9 ఫోర్లుతో 69 పరుగులు చేసి వికెట్ కోల్పోయాడు. జి హనుమ విహారి కూడా అద్భుతంగా రాణించి 115 బంతుల్లో 12 ఫోర్లతో 66 పరుగులు చేసి ఔటయ్యాడు. తర్వాత దిగిన భారత క్రికెటర్ కెఎస్.భరత్ తన సొంత గడ్డపై మంచి ఆట తీరును ప్రదర్శించాడు. వన్డే తరహాలో కేవలం 39 బంతుల్లో 8 ఫోర్లు 3 సిక్స్‌లతో 65 పరుగులు చేశాడు. తర్వాత దిగిన జి.మనీష్ 31, టి.విజయ్ 21 పరుగులు చేసి తొలి రోజు ఇన్నింగ్స్ ముగిసేసరికి నాటౌట్‌గా బరిలో నిలిచారు. దీంతో ఆంధ్ర జట్టు తొలి రోజు 295 పరుగులు చేసి ఆరు వికెట్లు నష్టపోయింది. బౌలింగ్ బరిలోకి దిగిన హిమాచల్ ప్రదేశ్ జట్టుకు సంబంధించి దివేష్ ఆర్ శర్మ, కెప్టెన్ రిషి ఆర్ దావన్‌లు తలొక రెండు వికెట్లు చొప్పున తీసుకున్నారు. అలాగే అర్పిత్, ముకుల్ తలో ఒక వికెట్ పడగొట్టారు.

జిల్లా అధికారులు బాధ్యతల స్వీకరణ

భవానీ శంకర్‌కు కలెక్టరేట్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పని చేస్తున్న కె.మోహన్ కుమార్ చిత్తూరు డిఆర్‌ఒగా బదిలీ అయ్యారు.

డిఇఒగా ప్రేమ్ కుమార్

జిల్లా విద్యాశాఖాధికారిగా నియమితులైన ఎన్.ప్రేమ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛం అందజేశారు. ఆయన విజయనగరం విద్యా శాఖాధికారిగాగా పనిచేస్తూ జిల్లాకు బదిలీపై వచ్చారు. గతంలో ఉమ్మడి విశాఖ జిల్లా విద్యా శాఖలో డిప్యూటీ విద్యాశాఖ అధికారిగా ప్రేమ్ కుమార్ పనిచేశారు. ఇక్కడ డిఇఒగా పనిచేసిన ఎన్.చంద్రకళ పల్నాడు డిఎస్‌ఇఒగా బదిలీ అయ్యారు.

'బాణసంచా దుకాణాల వద్ద వసూళ్లు '

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నగరంలో బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసిన వారి వద్ద నుంచి ఒక్కొక్క దుకాణానికి రూ.లక్ష చొప్పున అక్రమంగా వసూలు చేసి అవినీతికి పాల్పడిన విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ తక్షణం వారి పదవులకు రాజీనామాలు చేయాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం మేఘాలయ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వారిపై పలు ఆరోపణలు గుప్పించారు.

ఆసుపత్రుల్లో కలెక్టర్ తనిఖీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రభుత్వాసుపత్రికి వచ్చే నిరుపేదలకు అందించే వైద్య సేవలు మరింతగా మెరుగ్గా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆయన నగరంలోని ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రి, మానసిక ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ముందుగా ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రిని సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. వార్డుల్లో పర్యటించి రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న ల్యాబ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి చెక్ చేసి హాజరు పట్టికను పరిశీలించారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం ప్రభుత్వ మానసిక ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలను, రోగులకు అందుతున్న చికిత్స పద్ధతులను పరిశీలించి వార్డుల్లో రోగులతో మాట్లాడి తన సంతృప్తిని వెళ్లబుచ్చారు. పలు వార్డులను తనిఖీ చేశారు. అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి పర్యవేక్షకులు, వివిధ విభాగాల వైద్యాధికారులలకు తగు సూచనలు చేశారు. ఈ తనిఖీలో ఆయన వెంట మానసిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెవి.రామిరెడ్డి, హెచ్‌ఒడి డాక్టర్ డి.విజయలక్ష్మి, పర్యవేక్షణ అధికారి డాక్టర్ తులసీధర్ రెడ్డి, ఛాతీ ఆసుపత్రి ఆర్‌ఎంఒ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

పర్యావరణంపై కార్యశాల

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : యువత శీతోష్ణస్థితి వేడెక్కకుండా కృషి చేయాలని ఆంధ్రా యూనివర్సిటీ పర్యావరణ విభాగం విశ్రాంత ఆచార్యులు ఇయుబి.రెడ్డి కోరారు. మద్దిలపాలెం అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం వ్యాస్ ఎన్‌జిఒ, ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన యూత్ ఫర్ క్లైమేట్ చేంజ్ కార్యశాలకు ఆయన హాజరయ్యారు. పర్యావరణ ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రిన్సిపాల్ సునీత, వ్యాస్ సంస్థ కోఆర్డినేటర్ జె.రాజేశ్వరి, రామఅప్పారావు, వెంకట్, ఎకో వారియర్ జెవి.రత్నం పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే దేముడుకు ఘన నివాళి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : గిరిజనుల హృదయాలను దోచుకున్న నిజమైన వ్యక్తి చింతపల్లి సిపిఐ మాజీ ఎమ్మెల్యే గొట్టేటి దేముడు అని సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు అన్నారు. దేముడు 9వ వర్ధంతి సందర్భంగా శనివారం అల్లిపురంలోని పార్టీ కార్యాలయంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. దేవుడు సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు ఎం.మన్మధరావు, జిఎస్‌జె.అచ్యుతరావు పాల్గొన్నారు.

సంక్షేమం ఇలాగేనా.. !

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

సంక్షేమం, అభివృద్ధి ఏ ప్రభుత్వానికైనా రెండు కళ్లు వంటివి. ఈ మాటలు నిరంతరం రాజకీయ నాయకులు (పార్టీలతో నిమిత్తం లేకుండా) వల్లెవేస్తారన్న సంగతి ఏ తరగతి జనాన్ని కదిపినా చెప్పడం పరిపాటి. విశాఖ నగరంలో బడ్డీ కొట్లు, బార్బర్ షాపులు, కూలీ చేసుకునే జనంలో ఏ ఇద్దరు కలిసినా తాజాగా ఒకటే చర్చ. తాము కోరుకోని మందు షాపులు ఇబ్బడి ముబ్బడిగా వచ్చేస్తూ తమ ప్రాంతాల్లో సామాజిక కల్లోలం సృష్టించబోతున్నాయన్నది వారి మాటల సారాంశం. డిసెంబరు నుంచి కరెంట్ ఛార్జీలు పెరుగుతాయంట.. ఎలా బతకాలి...అన్నది వారి మాటల్లోని ఆందోళన. బండి ముందుకు సాగాలంటే బండిని లాగే ఎడ్లు ముందుండాలి.. కానీ పాలకులు మాత్రం బండికి ఎనకాల ఎడ్లను కడుతున్నట్లు కనిపిస్తోంది. దీనివల్ల ముందుకెళ్లాల్సిన బండి వెనక్కి పోతోంది. సంక్షేమ పథకాల కేలెండర్ కథ అడ్డం కొట్టేసిందా ? అంటూ ఇప్పటికే పలువురు కూటమి సర్కారు తీరుపై నివ్వెరపోతున్నారు..

పథకాల్లేకపోతే పేదల జీవనం అంతంతే...

2024 ఎన్నిలకు ముందు 'సూపర్ -6' పథకాల గురించి రాష్ట్ర ప్రజానీకం ఎన్నో కలలు కనడం తెలిసిందే. ఈ సంక్షేమ పథకాలు కూడా సామాన్యుడి సామాజిక, ఆర్థిక పరిపుష్టికి ఎంతగానో దోహదపడతాయి. సూపర్ 6పై నమ్మకంతోనే 'కూటమి పార్టీల వైపు భారీ రాజకీయ గాలి' వీచిన సంగతి తెలిసిందే. అమలు చూస్తే ఎప్పుడు ఏ పథకం వస్తుందో ? రాదో తెలియని అగమ్యగోచర స్థితి నేడు నెలకొంది. మత్స్యకారుడి భరోసా కింద రూ.10 వేలు ఏటా వచ్చేవి. కూటమి ప్రభుత్వం వచ్చాక



నిలిపివేసింది. సెలూన్ షాపుల యజమానులకు గతంలో ఎంతోకొంత ఆర్థిక సాయం అందేది. ఇప్పుడు లేదు సరికదా.. కరెంట్ బిల్లుల భారం రూ.6 వేల కోట్లకుపైగా పడనుందని ప్రధాన పత్రికల్లో శనివారం వచ్చిన వార్తలు చూసిన సెలూన్ షాపు యజమానులు బెంబేలెత్తిపోతున్నారు. గతంలో ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు లభించేది. ఇవి ఎటూ చాలడం లేదని కేసులు, పన్నులు కట్టడానికే సరిపోతుందంటూ గగ్గోలు పెట్టేవారు. ప్రస్తుతం కేసులు, ట్యాక్సులు అలాగే ఉన్నా ఒక్క రూపాయి కూడా వీరికి అందకపోవడంతో ఆటోవాలాలు తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నారు.

ఉచిత ఇసుక.. పట్టలేదా పక్కదోవ!

ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎక్కడ చూసినా ఇదే చర్చ. విశాఖ నగరంలో విపరీతంగా భవన నిర్మాణాలు సాగుతున్నాయి. పేదోడి ఇంటికి మాత్రం గుప్పెడు ఇసుక చేరడం లేదు. ఎడ్లబండిలో తోలడం నగరాల్లో సాధ్యమేనా ? కాబట్టి ఈ పథకం ఇక్కడ గగనమే. దేవరాపల్లి, చోడవరం ప్రాంతాల్లో చూస్తే ట్రాక్టర్లతో కొందరు ఉదయం పూట శారదా నది నుంచి తీసేస్తున్నారు. దగ్గరలోగల ఒక చోటకు డంప్ చేస్తున్నారు. లారీల్లో అక్కడ నుంచి అక్రమంగా తరలిస్తున్నారు. ఉచితం పక్కదోవ పట్టడం కాదా ? పోలీసులు కూడా చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు.

మద్యం షాపుల తతంతం అంతా ఇంతా కాదు. నగరంలోని గోపాలపట్నం, పందిమెట్ట, సుభాష్‌నగర్, రైల్వేస్టేషన్ ఏరియా ఇలా పదుల సంఖ్యలో షాపులేర్పాటును అక్కడి జనం వ్యతిరేకిస్తున్నారు. జనావాసాల మధ్య వద్దంటూ గగ్గోలు పెడుతున్నా పట్టించుకున్న నాధుడులేడు. మహిళలకు ఉచిత బస్సు ఎప్పుడొస్తుందో పాలకులే చెప్పాలి.

తోపుడు బండ్లను తొలగించడం దారుణం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : చినవాల్తేర్ కొటక్ స్కూల్ ఎదురుగా రైల్వే గెస్ట్ హౌస్ ఫుట్ పాత్‌పై ఉన్న 40 తోపుడు బండ్లను జివిఎంసి అధికారులు ఈ నెల 21న తొలగించారని, తక్షణం వాటిని యధావిధిగా కొనసాగించాలని తోపుడు బండ్లు కార్మిక సంఘం మద్దిలపాలెం జోన్ గౌరవ అధ్యక్షులు పి.వెంకటరావు డిమాండ్ చేశారు. శనివారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం సోషల్ మీడియా ఎక్స్‌లో వచ్చిన కంప్లైంట్ ద్వారా 15 సంవత్సరాల నుండి వ్యాపారం చేసుకుని బతుకుతున్న తోపుడు బండ్లు, చిల్లర వర్తకులను జివిఎంసి కమిషనర్ తొలగించడం అన్యాయమన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి చినవాల్తేర్ కోటక్ స్కూల్ వద్ద తోపుడు బండ్లు తొలగించారని విమర్శించారు. సమస్యను పరిష్కరించకుంటే జివిఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో తోపుడు బండ్లు, చిల్లర వర్తకుల కార్మిక సంఘం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సింహాచలం, చిన వాల్తేర్ కోటక్ స్కూల్ తోపుడు బండ్లు కార్మిక సంఘం కార్యదర్శి ఎ.అప్పారావు, సెంటర్ అధ్యక్షులు కె.రాజు మాట్లాడారు. వంశి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల చదువులపై తల్లిదండ్రులు దృష్టిపెట్టాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : తరగతి గదిలో చదివే ప్రతి విద్యార్థి పట్ల వారి తల్లిదండ్రుల ప్రమేయం తప్పక ఉండాలని, విద్యార్థి చదువు, అలవాట్లు గమనించాలని ఇందు నిమిత్తం జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా పేరెంట్ - టీచర్స్ సమావేశాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ విద్యాశాఖ అధికారులకు సూచించారు. నవంబర్ 14న జరిగే మెగా పేరెంట్ - టీచర్స్ సమావేశంపై జిల్లా విద్యాశాఖ అధికారులతో శనివారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అపార్ ఐడి క్రియేట్ చేయాలని, ఆధార్‌తో అనుసంధానం నిర్వహించాలన్నారు.

అద్దె బస్సుల డ్రైవర్లకు చట్ట ప్రకారం జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్లకు, అవుట్ సోర్సింగ్ వర్కర్లకు చట్ట ప్రకారం జీతాలు చెల్లించాలని జిల్లా ప్రజా రవాణా అధికారి బి.అప్పలనాయుడు అన్నారు. శనివారం జిల్లా కార్యాలయంలో ఆర్టీసీ అద్దె బస్సు యజమానులు, అవుట్ సోర్సింగ్ వర్క్స్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ బస్సు యజమానులు డ్రైవర్లకు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు చట్ట ప్రకారం చెల్లించవలసిన జీతాలు కంటే తక్కువ జీతాలు చెల్లిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వారికి ఇవ్వవలసిన జీతాలు సకాలంలో చెల్లించాలని సూచించారు. అలాగే అందరికీ ప్రమాద బీమా కట్టించాలని, వారికి పిఎఫ్, ఇఎస్‌ఐలు ప్రతీ నెలా చెల్లించాలని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ జి.సత్యనారాయణ, ద్వారకా బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పిబిఎంకె.రాజు, పర్సనల్ ఆఫీసర్ జె.తిరుపతి, అసిస్టెంట్ మేనేజర్స్ జి.శ్రీధర్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎయులో డిజిటల్ ఎరాపై అతిథి ఉపన్యాసం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : డిపార్టుమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆంధ్ర యూనివర్సిటీలో 'మేనేజర్స్ ఇన్ అండ్ ఆఫ్ డిజిటల్ ఎరా' అనే అంశంపై శనివారం అతిథి ఉపన్యాస కార్యక్రమం ఏర్పాటు చేశారు. హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ జాలాది రవి అధ్యక్షత వహించగా రిసోర్స్ పర్సన్‌గా ప్రముఖ చార్టెడ్ అకౌంట్ శామ్యూల్ నాగదేసి హాజరై డిజిటల్ యుగంలో మేనేజర్ల పాత్రను, ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఈవెంట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బోరుగడ్డ సుబ్బయ్య సమన్వయం చేయగా ఎంబిఎ మొదటి సంవత్సరం విద్యార్థినిలు ఖ్యాతి యువాంజలిన్ అతిథి ఉపన్యాసానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Pukkalla Kavitha W/o Pukkalla Srinivas, previously called **Kavitha Janardhan Kotian,** resident of D.No.39-33-14/3, MIG-320, Madhavadhara, Near Air Port Police Station, Visakhapatnam. now changed my name from **Kavitha Janardhan Kotian** (Old Name) to **Pukkalla Kavitha** (New Name) after my marriage. Hence forth I will be called as **Pukkalla Kavitha** for all purposes.

CHANGE OF NAME

I, **KONATHALA JYOTHI PRIYA W/o. Pentakota Raghu Ramudu,** Resident of D.No. 14-28-23/1, Dibba Veedhi, Jagannadha Swami Temple Street, Gavarapalem, Anakapalle, Ankapalle Dist-531002. AP.

Changing My Name from **PENTAKOTA JYOTHI PRIYA** (Old Name) to **KONATHALA JYOTHI PRIYA** (New Name), Hence forth I am being Called as **KONATHALA JYOTHI PRIYA** (New Name) for all purposes.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)
మంగళగిరి కోర్టు నందు
I.A.No.21/2024 and I.A.No.22 /2024 and I.A.No. 23 / 2024 in O.S.No.54/2018

బిట్వీన్ :
బుడ్డి హరి కిరణ్ మరియు ఇతరులు .... పిటిషనర్స్
ఎదురు
బుడ్డి వేంకటేశ్వర రావు మరియు ఇతరులు .... రెస్పాండెంట్స్

To,
R18. (proposed D18) Koppakula Saritha, W/o Satya Narayana, House No.7-44-88/2, Revenue Ward No.4, Sangivalasa, BHEEMILI 531 163, BHEEMILI D.M.C., VISAKHAPATNAM DISTRICT.

యిందు మూలముగా మీకు తెలియుచేయునది ఏమనగా ఈ దావా లోని పీటిషనర్స్, పై నం. దావా లోని 4 వ ప్రతివాది చనిపోయిన దరిమిలా ఆమెకు మిమ్ములను పై దావా లో వారసులుగా చేర్చుటకు పై తెలిపిన మూడు పిటిషన్స్ లో18వ రెస్పాండెంట్ గా చూపించి పిటీషనర్ తన పరిహారం కొరకు మీకు అనేక పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపిన ను మీరు తీసుకొనక పోవట వలన పై కోర్టు వారు మీకు ఈ పేపర్ ద్వారా తెలియ చేయమని ది. 14-11-2024 కు వాయిదా యిచ్చి యున్నారు. కావున ఆ రోజున మీరు స్వయముగా కానీ లేదా మీ ప్లీడరు ద్వారా కానీ పై కోర్టులో హాజరై మీ తరపు వాదనలు తెలియచేయవలెను. లేని యెడల మీ పరోక్షమున శ్రీకోర్టు వారు పై దావా లోని మూడు పిటిషన్స్ ను తీర్మానించగలరు.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము
వాయిదా తేది: 14-11-2024

మంగళగిరి
26.10.2024

పొట్లూరి శరత్ చంద్ర ప్రసాద్
పిటిషనర్స్ తరపు న్యాయవాది

ముగిసిన బయోలజిస్టుల కార్యశాల

ప్రజాశక్తి - ఆరిలోవ : ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల, సెంట్రల్ జూ అథారిటీ సంయుక్త ఆధ్వర్యాన మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి కెపాసిటీ బిల్డింగ్ కార్యశాల శనివారం ముగిసింది. సుమారు 15 రాష్ట్రాల నుంచి కన్జర్వేషన్ బయోలజిస్టులు ఈ కార్యశాలకు హాజయ్యారు. విశాఖపట్నం అటవీ సంరక్షణ అధికారి బిఎం దివాన్ మైదీన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్యాప్టివ్ జంతు సంక్షేమాన్ని మెరుగు పరచడంలో ప్రముఖ నిపుణులను ఒక వేదిక మీదకు చేర్చి ఆయా రంగాల్లో వారి అనుభవాలు పంచుకోవడం, విజ్ఞానాన్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడం ఒక చక్కటి అవకాశం అన్నారు. జూ క్యూరేటర్ మంగమ్మ మాట్లాడుతూ, ఈ వర్క్‌షాపు జూ కన్జర్వేషన్ బయోలజిస్టుల వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించడానికి, భారతదేశం అంతటా వన్యప్రాణుల సంరక్షణలో ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన దశను సూచిస్తుందని తెలిపారు. అనంతరం కార్యశాలకు హాజరైన బయాలజిస్టులకు ధ్రువపత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జూ పార్కు అసిస్టెంట్ క్యూరేటర్స్ గోపాలనాయుడు, గోపి తదితరులు పాల్గొన్నారు.



కార్యశాల ముగింపులో అధికారులతో బయాలజిస్టులు

నేడు సిఐటియు కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి -పద్మనాభం : మండల కేంద్రమైన పద్మనాభం పాత సంత సమీపంలో సిఐటియు కార్యాలయం ఆదివారం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా కుంతీమాధవ స్వామి ఆలయం నుంచి గ్రామంలో ర్యాలీ, అనంతరం సభ నిర్వహిస్తారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, అతిథులుగా సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, జివిఎంసి 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు హాజరుకానున్నారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి కోరారు.

ఘనంగా సందీప్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -మధురవాడ : భీమిలి నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జి డాక్టర్ సందీప్ పంచకర్ల జన్మదిన వేడుకలు 7వ వార్డు పరిధి వాంబేకాలనీలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాంబే కాలనీలోని అన్నా కేంటీన్‌లో పార్టీ విశాఖ రూరల్ ప్రధాన కార్యదర్శి బివి.కృష్ణయ్య ఆర్థిక సహాయంతో మూడు పూటలా ఉచిత భోజనం ఏర్పాటుచేశారు. పార్టీ వార్డు అధ్యక్షులు నాగోతి నరసింహనాయుడు పర్యవేక్షణలో 1000మందికి భోజనాలు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ముందుగా కేక్ కట్‌చేసి పంచిపెట్టారు అనంతరం సందీప్ పంచకర్ల మాట్లాడుతూ, తన జన్మదినం సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన అందరికీ రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో శాఖరి శ్రీనుబాబు, పి.తిరుమలరావు, పేకేటి శ్రీను, సంతోష్ నాయుడు, అనురాధ, పట్నాల త్రినాథ్, సతీష్, వెంకటేష్, స్వాతి శ్రీను, గంగరాజు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రచారం

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని పలు హైస్కూళ్లలో ఎమ్మెల్సీ ఎన్నికలపై రిటైర్డ్ ఎంఇఒ ఎస్ఎస్ పద్మావతి ప్రచారం చేపట్టారు. ఆనందపురం హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 2025లో జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నట్లు తెలిపారు. 1998 డీఎస్సీలో ఎంపికై 20 సంవత్సరాలు స్కూల్ అసిస్టెంట్ గాను, పదేళ్ళ ప్రధానోపాధ్యాయులు గాను, ఆరేళ్ళ మండల విద్యాశాఖ అధికారి గాను పనిచేసి 2024 జులైలో విరమణ పొందానని తెలిపారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం ప్రధానోపాధ్యాయులు కె.రామకృష్ణ పట్నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పైడిరాజును అభినందిస్తున్న ఎంపీ శ్రీభరత్

పైడిరాజుకు కాంస్య పతకం

ప్రజాశక్తి -మధురవాడ : గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రిలో ఎఎన్ఎమ్‌గా విధులు నిర్వహిస్తున్న కనకల పైడిరాజు ఈ నెల 10 నుంచి 19వ తేదీ వరకు మలేషియాలో జరిగిన 36వ మలేషియా ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో ఇండియా తరుపున పాల్గొని కాంస్య పతకం సాధించారు. పైడిరాజు 800 వందల మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించడంపై విశాఖపట్నం ఎంపి శ్రీ భరత్ శనివారం ప్రత్యేకంగా అభినందించారు.

నీటి సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న చెరువులకు దివాన్జి కాలువలకు ఆయకట్టులో ఉన్న రైతులతో నీటి సంఘం ఎన్నికలు నిర్వహించడానికి నీటి పారుదల శాఖ ఎఇ పి.నళిని శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలో ఏడు చెరువులు, రెండు దివాన్ కాలువలకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నవంబర్ 6వ తేదీన ఓటర్ జాబితా విడుదల చేసి గ్రామపంచాయతీలో ప్రదర్శనకు పెట్టనున్నట్లు పేర్కొన్నారు. 11వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరించి, 13న తుది జాబితా విడుదల చేస్తామని వివరించారు. 21 నుంచి 23 తేదీల్లో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలని ఆమె కోరారు.

మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభం



మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రారంభిస్తున్న ఎంఎస్.రావు తదితరులు

ప్రజాశక్తి -ఆనందపురం : వెల్లంకి పంచాయతీలో దివీస్ సంస్థ సిఎస్ఆర్ నిధులు రూ.30 లక్షలతో మూడు మినరల్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. పంచాయతీ పరిధిలోని బొడ్డపాలెం వైఎస్ఆర్.కాలనీ, వెల్లంకి కల్యాణమండపం వద్ద ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్లను దివీస్ ఎమ్‌డి ఎంఎస్.రావు, సిఎస్ఆర్ మేనేజర్ దేవుళ్ల సురేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెల్లంకి గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు వాటర్ ట్యాంకులను ఏర్పాటుచేశామని, వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. సాధారణ తాగు నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల బారిన పడకుండా శుద్ధిచేసిన నీటిని వినియోగిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయతీ సెక్రటరీ జీవి.శ్రీరామమూర్తి మాట్లాడుతూ, పంచాయతీ పెద్దలు కోరిన వెంటనే దివీస్ సంస్థ స్పందించి ఆధునిక శుద్ధి నీటి ప్లాంట్లను ఏర్పాటుచేసిందని, వీటిని బాధ్యతగా కాపాడుకునేలా ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, ఎంపిటిసి పడాల అప్పలనాయుడు, ఉప సర్పంచ్ కంచరావు శ్రీను, నాయకులు కాకర వెంకటరమణ, మార్కెటింగ్ యార్డ్ మాజీ చైర్మన్ పిన్నింటి వెంకటరమణ, నాయకులు ముత్యలరెడ్డి, వై.ప్రసాద్, జి.గోవింద్, పడాల రాము, బుల్లిరెడ్డి, అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచి నీటి ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని కనమాం పంచాయతీ పరిధి గోరింట, గొల్లల కనమాం, జగనన్న కాలనీ ప్రజలకు తాగునీరు అందించడానికి ట్యాంక్ నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. 2022లో జలజీవన్ మిషన్ ద్వారా రూ.41 లక్షలు మంజూరైనా అప్పట్లో పనులు ప్రారంభం కాలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన జల జీవన మిషన్ పనులకు శంకుస్థాపన చేసినట్లు స్థానిక సర్పంచ్ ఆబోతు అప్పల రాము, పినిశెట్టి సింహాచలం నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర రాము, ఎంపిటిసి సభ్యులు జి.కృష్ణ, పళ్ళ రమణ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సాయికృష్ణ, పంచాయతీ కార్యదర్శి కుమార్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పిఎం.పాలెం స్టేషన్‌లో ఓపెన్ హౌస్

ప్రజాశక్తి -మధురవాడ : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం పిఎం.పాలెం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయుధాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుధాల వినియోగంపై పలు విద్యా సంస్థల నుంచి వచ్చిన విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్‌స్టేషన్‌లో వివిధ విభాగాలు, విధులు, విధానాలు, నేర విభాగ పనితీరు, డాగ్ స్క్వాడ్ వివరాలను ఎస్ఐలు వివరించారు. ఎసిపి ఎస్.అప్పలరాజు ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో డిసిపి-1 అజిత్ వేజెండ్ల మాట్లాడుతూ, ప్రజల రక్షణకు, సమాజ శ్రేయస్సుకు పోలీసుల పాత్ర కీలకమన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎందరో పోలీసులు ప్రాణాలు అర్పించారని, వారిని ఏటా స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో నార్త్ సబ్ డివిజన్ సిఐలు జి.బాలకృష్ణ, బి.సుధాకర్, సిహెచ్.శ్రీధర్, వాసునాయుడు, ఎస్ఐలు ఎన్.సునీత, కె.భాస్కర్, జెవై.డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.



పిఎం.పాలెం స్టేషన్‌లో ఆయుధాల గురించి వివరిస్తున్న పోలీసులు

పార్కులో పిచ్చి మొక్కల తొలగింపు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం ఫ్లైఓవర్ కింద ఏర్పాటుచేసిన పార్కు స్థలంలో రెండు రోజులుగా పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించారు. పార్కులో పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా మారిందని పత్రికల్లో కథనాలు రావడంతో అధికారులు స్పందించి తొలగింపు చర్యలు చేపట్టారు. ఆనందపురం పూల మార్కెట్‌కు ప్రతిరోజూ వందలాదిమంది రైతులు, వ్యాపారస్తులు వస్తుంటారు. అందరి ప్రయోజనార్థం పార్కును సుందరంగా తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి -భీమునిపట్నం : వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యాన స్థానిక జివిఎంసి ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం నోటు పుస్తకాలు, ప్లాంక్స్, కంపాస్ బాక్స్‌లు, పెన్సిల్స్ తదితర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం.ఆనంద్ మాట్లాడుతూ, ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ సాధించిన విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా త్వరలో రూ.3 వేలు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు ప్రకటించారు. విద్యాసామగ్రి అందజేసిన ఫౌండేషన్ ప్రతినిధులను ఎంఇఒలు ఎం.శివరాణి, జయప్రద అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరావు, ఉపాధ్యాయులు ఎం.రామకృష్ణ, నయీమ్, రవికుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

భూములు రీ సర్వేలో సమస్యలపై దరఖాస్తులు



భూ సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్

ప్రజాశక్తి- పద్మనాభం : భూముల రీ సర్వేలో వచ్చిన సమస్యలపై దరఖాస్తులు అందజేసి పరిష్కరించుకోవాలని తహశీల్దార్ ఆనందరావు కోరారు. మండలంలోని బుద్దవలస అగ్రహారం పంచాయతీ పరిధిలో ఉన్న బుద్దవలసలో శనివారం గ్రామ రెవెన్యూ సభ నిర్వహించారు. గ్రామంలో వివిధ రకాల భూ సమస్యలపై 31 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని 25 రెవెన్యూ గ్రామాలకు 17 గ్రామాల్లో భూ సర్వే చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ ఎడి కన్నబాబు, రీ సర్వే జిల్లా మెంబర్ వరలక్ష్మి, విఆర్ఒ స్వామి తదితరులు పాల్గొన్నారు.

కబ్జా నుంచి జివిఎంసి స్థలాన్ని రక్షించాలి

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 69వ వార్డు పరిధి షీలానగర్‌లో కబ్జాకు గురైన జివిఎంసి స్థలాన్ని రక్షించాలని వార్వా, నివాస్ గాజువాక జోన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.ఎ.త్రినాధస్వామి, కె.కిరీటం, జన విజ్ఞాన వేదిక నాయకులు కృష్ణారావు, సింహాచలం కోరారు. 1980 సంవత్సరంలో ప్రజా ప్రయోజనాల కోసం కొంత స్థలాన్ని కేటాయించి, ఆనాటి నాతయ్యపాలెం పంచాయతీకి బిహెచ్‌పివి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అప్పగించిందని తెలిపారు. తర్వాత ఆ స్థలాన్ని గాజువాక మున్సిపాలిటీకి అప్పగించినట్లు వివరించారు. ఆ స్థలంలోఉన్న వ్యవసాయ బావిని పూడ్చి మంచినీటి ట్యాంకును నిర్మాణం చేసి, ఆ ప్రాంతానికి తాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఆ స్థలం చుట్టూ జివిఎంసి ప్రహరీ నిర్మించి, ఇనుప గేటు కూడా ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తులు ఆ ప్రహరీని తొలగించి కబ్జా చేశారని తెలిపారు. దీనిపై షీలానగర్ అప్ కీపింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన జివిఎంసి కమిషనర్‌కు, వార్వా, నివాస్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ నెల 7వ తేదీన స్పందనలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు వివరించారు. ఈ నెల 25వ తేదీన జివిఎంసి కార్యాలయం నుంచి ఫోన్ చేసి సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ స్థలాన్ని జివిఎంసి స్వాధీనం చేసుకొని ప్రజా ప్రయోజనం కోసం వినియోగించాలని కోరారు.



దేవన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న న్యాయవాది లక్ష్మి, అప్పారావు తదితరులు

ఘనంగా తిప్పల దేవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -గాజువాక : వైసిపి గాజువాక నాయకులు, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తనయుడు తిప్పల దేవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన ఇంటి వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు పాల్గొని భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అభిమానులు కేకును కట్ చేశారు.

నిత్యావసరాల ధరలను తగ్గించాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆరిలోవ : రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యాన శనివారం 13వ వార్డు పరిధి ఆరిలోవ కాలనీ, శివాజీనగర్, వెర్నిదుర్గానగర్, సిద్ధార్థ నగర్ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు అత్తిలి విమల మాట్లాడుతూ అధికారంలోకి వస్తే నిత్యావసర ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ధరల నియంత్రణలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు ఎ.దేవుడమ్మ, కార్యదర్శి కె.లక్ష్మణరావు, కాసుబాబు, ఎ.రవి, ఎఐఎఫ్‌వై నాయకులు కె.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : పెరిగిన ధరలను అదుపు చేయాలని కోరుతూ గాజువాక రైతు బజార్ వద్ద సిపిఐ నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ నాయకులు కె.వనజాక్షి, కె.దుర్గారావు, కృష్ణ, ఈశ్వరరావు, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేతో ఇనార్బిట్‌మాల్ ప్రతినిధుల భేటీ

ప్రజాశక్తి-సీతమ్మధార : ఇనార్బిట్ మాల్- రహేజా గ్రూప్ మేనేజ్‌మెంట్ సభ్యులు శనివారం ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ, ఉత్తర నియోజకవర్గంలో నూతనంగా నిర్మితమవుతున్న ఇనార్బిట్ మాల్‌లో స్థానికంగా ఉన్న వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. విశాఖపట్నంలోని ఇతర ప్రదేశాల్లో కూడా రహేజా గ్రూప్ సంస్థలు మరిన్ని పెట్టుబడులు పెట్టి మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అందుకు గ్రూప్ సభ్యులందరూ సానుకూలంగా స్పందించారు.



ఎమ్మెల్యే విష్ణుకుమార్‌తో భేటీ అయిన ఇనార్బిట్‌మాల్ ప్రతినిధులు

పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ...

చెవిలో పువ్వులతో నిరసన

ప్రజాశక్తి-సీతమ్మధార : పోర్టు ఆసుపత్రిని ప్రయివేటీకరణ చేయొద్దంటూ యునైటెడ్ పోర్టు అండ్ డాక్ ఎంప్లాయీస్ యూనియన్, విడిఎల్‌బి యూనియన్ (సిఐటియు), పెన్షనర్స్ శనివారం పోర్టు గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రి వద్ద చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. పోర్టు ఆసుపత్రి ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ హాస్పిటల్ వద్ద చేపట్టిన రిలే దీక్షలు శనివారం నాటికి 26వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా విశాఖ పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకుడు సిహెచ్.త్రినాధరావు మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్ణయం పూర్తిగా ఉద్యోగుల హక్కులను, వారి కుటుంబాల ఆరోగ్య భద్రతను కాలరాసేలా ఉందని విమర్శించారు. రూ.386 కోట్ల లాభాలను సొంతం చేసుకున్న విశాఖపట్నం పోర్టు, రూ.171 కోట్లను పన్నుల రూపంలో చెల్లించిందని తెలిపారు. లాభాల్లో ఉన్నా పోర్టు హాస్పిటల్‌ను ప్రైవేటు వర్గాలకు అప్పగించడం సిగ్గుచేటన్నారు. ప్రజలకు సేవలు అందించాల్సిన హాస్పిటల్‌ను కేవలం లాభాల కోసం ప్రయివేటు వారికి అప్పగించడం కార్మిక వర్గాల హక్కులను హరించడమేనన్నారు. ఇది ప్రయివేటీకరణ జరిగితే 40 వేల కుటుంబాలు తమ ఆరోగ్యానికి సంబంధించిన సేవలకు దూరం అవుతాయని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, కార్మికులకు, వారి కుటుంబాలకు హాస్పిటల్ సేవలను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రయివేటీకరణ ద్వారా లాభం పొందేది ప్రయివేటు సంస్థలేనని, ప్రజలు, కార్మికులు మాత్రం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని గుర్తించాలన్నారు. ఈ దీక్షకు స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి భానుమూర్తి, కూన వెంకటరావు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సత్యారావు మద్దతు తెలిపారు. సిఐటియు నాయకులు జగన్, నాయుడు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



చెవిలో పువ్వులతో నిరసన తెలుపుతున్న విశాఖ పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

నూతన డిఇఒను కలిసిన జిప్సా నాయకులు



నూతన డిఇఒను కలిసిన జిప్సా నాయకులు

ప్రజాశక్తి -గాజువాక : జిల్లా నూతన డిఇఒగా బాధ్యతలు చేపట్టిన ఎన్.ప్రేమ్‌కుమార్‌ను ఆయన కార్యాలయంలో గాజువాక పారిశ్రామిక ప్రాంత ప్రయివేటు పాఠశాలల సంఘం (జిప్సా) నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రయివేట్ పాఠశాలల్లోని పలు సమస్యలపై ఆయనతో చర్చించారు. ఇటీవల ఉప విద్యా శాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎమ్.రవీంద్రబాబును కూడా కలిసి అభినందించారు. విద్యార్థులకు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్‌లో యూ డైస్ ప్లస్ ద్వారా త్వరగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిప్సా గౌరవాధ్యక్షులు పాలవలస భాస్కరరావు, అధ్యక్ష, కోశాధికారులు బి.శ్రీనివాసరావు, ఎమ్.బాబూరావు, ఉపాధ్యక్షులు పి.వాసుదేవరావు, ఎం.సత్యనారాయణ, డి.ప్రసాదరావు, గిరి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డయేరియా రాకుండా అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : జిల్లాలో డయేరియా కేసులు రాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆదేశించారు. బాలాజీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించి ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటింటి సర్వే చేసి ఎవరికైనా డయేరియా లక్షణాలు కనిపిస్తే సత్వర చికిత్స అందించి, ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి తెలియజేయాలని చెప్పారు. మెడికల్ అధికారులు, ఎఎన్ఎంలు ఇతర ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తదుపరి వ్యాధి నిరోధక టీకాలు జరిగే ప్రాంతాన్ని సందర్శించారు. తదుపరి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారి, సిబ్బంది హాజరు, సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్‌పై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టల్ మెస్‌ల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్, సైన్స్ కళాశాల విద్యార్థుల మెస్‌లను ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణరావు, రెక్టార్ ఆచార్య ఎన్.కిశోర్‌బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి మెస్‌లో అందిస్తున్న భోజన నాణ్యత, రుచి తెలుసుకున్నారు. మెస్‌లకు సరఫరా చేసే కూరగాయలు, నిత్యావసర సరుకుల నాణ్యతను సైతం స్టోర్ రూమ్‌కు వెళ్లి తనిఖీ చేశారు. చీఫ్ వార్డెన్లు, సహాయక వార్డెన్లు భోజన నాణ్యతలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. మంచి రుచికరమైన, నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలని తెలిపారు. పర్యటనలో భాగంగా హాస్టల్ వద్ద వికలాంగ విద్యార్థులతో మాట్లాడారు. వారికి ఉపయుక్తంగా నిలిచే విధంగా బ్యాటరీ వాహనం ఏర్పాటు చేయాలని విద్యార్థులు వీసీని కోరారు. వెంటనే స్పందించిన వీసీ శశిభూషణ రావు విద్యార్థులకు ఉపయుక్తంగా బ్యాటరీ వాహనాన్ని మంజూరు చేశారు. త్వరలో దీనిని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్లు ఆచార్య ఎ.పల్లవి, బి.మునిస్వామి, ఎస్.హరనాథ్, కె.రమేష్‌బాబు, అసిస్టెంట్ ప్రిన్సిపల్ వై.శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



హాస్టల్ మెస్‌లను తనిఖీ చేస్తున్న వీసీ శశిభూషణరావు

వ్యక్తి మృతి

ప్రజాశక్తి-సీతమ్మధార : అపస్మారక స్థితిలో ఉండి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శివ శుక్రవారం రాత్రి మృతిచెందినట్లు నాలుగో పట్టణ పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... విశాఖ రైల్వే స్టేషన్ సమీపంలోని బస్ స్టాప్ వద్ద ఈ నెల 3వ తేదీన సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయసు గల శివ అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. అతన్ని చికిత్స నిమిత్తం నాలుగో పట్టణ పోలీసులు కెజిహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతిచెందాడు. బంధువులు ఉంటే సంప్రదించాలని రైటర్ లక్ష్మణరావు కోరారు.

చోరీ కేసులో ఏడాది జైలు

ప్రజాశక్తి- లీగల్ : నగదు, బంగారం, వెండి వస్తువుల దొంగతనం చేశారని అభియోగం రుజువైనందున ఇద్దరిపై ఏడాది కఠిన కారాగార శిక్షతో పాటు రూ.8,000 జరిమానా విధిస్తూ మహానగర మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎం.ప్రదీప్‌కుమార్ తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. ఎపిపిగా వాదనలు వినిపించిన మైలపల్లి ఆదినారాయణ ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి... 2023 జులై 18న వన్‌టౌన్ పరిధి సున్నపువీధిలో లడ్డపాటి బాడయ్య ఇంటిలో దొంగతనం జరిగింది. దీనిపై వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో బాడయ్య ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి రూ.1,20,000 నగదు, బంగారం, వెండి వస్తువులను పెద్దజాలరిపేటకు చెందిన గురక పెద్దయ్య, ఎ.తాతాజీ దొంగిలించినట్లు గుర్తించి అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయమూర్తి పైవిధంగా తీర్పుచెప్పారు.

'జగన్మోహన్‌రెడ్డి విలువలతో నడుచుకోవాలి'

ప్రజాశక్తి-సీతమ్మధార : మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి విలువలతో నడుచుకోవాలని జనసేన ఉత్తర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పసుపులేటి ఉషా కిరణ్ హితవుపలికారు. సీతంపేటలోని జనసేన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆస్తి కోసం సొంత తల్లి, చెల్లిపై కోర్టులో కేసు వేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎద్దేవాచేశారు. తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి మూడు కోట్ల మహిళలకు ఏమి న్యాయం చేస్తారని ప్రశ్నించారు.

ప్రజాశక్తి 5
ఆదివారం 27 అక్టోబర్ 2024

ఇసుక వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

- వాల్టా చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్


సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్‌పి తుహిన్ సిన్హా, జెసి జాహ్నవి, డిఆర్‌ఒ దయానిధి, ఇతర అధికారులు

ప్రజాశక్తి-అనకాపల్లి
వ్యక్తిగత అవసరాల పేరిట ఇసుక వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ అన్నారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం శనివారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులకు ఇసుక తవ్వకాలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ వాల్టా చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్థానిక అవసరాలకు ఇసుక ఉచితంగా తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, అలాంటి వారు స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని, ఎడ్ల బండ్ల ద్వారా మాత్రమే తీసుకువెళ్లాలని స్పష్టం చేశారు. సొంత అవసరాల పేరిట బండ్లపై ఇసుకను తీసుకువచ్చి వాహనాల ద్వారా వ్యాపారం చేసే వారిపై కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. సొంత భూములలో ఇసుక గలవారు కూడా ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోవాలన్నారు. జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి మాట్లాడుతూ ఇసుక తీసుకువెళ్లే బండ్లు, వాహనాలు ప్రభుత్వ ఉచిత పథకం బ్యానరు కట్టాలన్నారు. బల్క్ బుకింగు ద్వారా ఇసుక కావలసినవారు తమకు దరఖాస్తు చేస్తే అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలకు ఇసుక తరలిపోకుండా అంతరాష్ట్ర సరిహద్దులలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, వాహనాలు తనిఖీ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, జిల్లా గనులు శాఖ అధికారి ఎం.శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

లైంగిక వేధింపులకు పాల్పడిన
కేర్‌టేకర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - యలమంచిలి
మండలంలోని లైన్‌కొత్తూరులో హాస్టల్‌లో 9వ తరగతి విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ న్యూలైఫ్ హాస్టల్ కేర్‌టేకర్‌పై కఠిన చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. నిందితుడ్ని కఠినంగా శిక్షించాలని కోరుతూ శనివారం స్థానిక ఎమ్మార్వోను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ డివిజన్ కార్యదర్శి మణికంఠ, కేశవ మాట్లాడుతూ న్యూలైఫ్ హాస్టల్లో 50 మంది విద్యార్థులున్నారని, వారి కేర్‌టేకర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డం వలన ఎప్పుడు ఎవరిపై అఘాయిత్యం జరుగుతుందోనని వారు భయాందోళనలకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి భరోసా కల్పించే రక్షణ చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రవి, శ్యామ్, కిరణ్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న అభిజిత్ కంపెనీ కార్మికులు

లే ఆఫ్ ఎత్తివేయాలని అభిజిత్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-అచ్యుతాపురం
అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లోని అభిజిత్ కంపెనీ యాజమాన్యం విధించిన కంపెనీ లే ఆఫ్‌ను ఎత్తివేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యాన శనివారం అభిజిత్ కార్మికులు పరిశ్రమ ఆవరణలో నిరసన చేపట్టారు. పరిశ్రమ ప్రకటించిన అక్రమ లే ఆఫ్‌ను వెంటనే ఎత్తివేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము మాట్లాడుతూ 12 రోజుల క్రితం పరిశ్రమను మూసేశారని, నాటి నుండి ప్రతిరోజూ ఆందోళన చేస్తున్నప్పటికీ అధికారులు కనీసం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెయ్యి మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు. కార్మికులకు జీతాలు బోనస్సు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేబర్ అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దశల వారీగా ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉపాధి కోల్పోయిన కార్మికులగా అధిక శాతం పరిశ్రమల స్థాపనకు భూములు ఇచ్చిన నిర్వాసిత కుటుంబాలేనని, వీరంతా వీధిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా పోలీస్ ఓపెన్ హౌస్ ప్రారంభం


పోలీసు ఆయుధాల గురించి తెలియజేస్తున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

ప్రజాశక్తి-అనకాపల్లి
పోలీసు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఎస్పీ తుహిన్ సిన్హా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పోలీసుల విధినిర్వహణలో వినియోగించే ఆయుధాలు వివిధ పరికరాలను విద్యార్థులు, ప్రజలకు అవగాహన కలిగించనున్నట్లు చెప్పారు. పోలీసుల విధినిర్వహణలో కష్టాన్ని, శ్రమని విద్యార్థులు అర్థం చేసుకొని వారి నుండి స్ఫూర్తిని పొంది, భవిష్యత్తులో పోలీసులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని, పోలీసు విధుల్లో చేరేందుకు ఆసక్తి చూపించాలనే ఉద్దేశంతో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలను విద్యార్థులకు నిర్వహిస్తున్నామన్నారు. అమరులైన పోలీసు కుటుంబాలను పరామర్శించడం, బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం చేస్తున్నామని చెప్పారు. ఈ ఓపెన్ హౌస్‌లో బాంబు డిస్పోజబుల్ టీం, కమ్యూనికేషన్స్, ఆయుధాల విడి భాగాల సమాచారం గూర్చి (ఎకె-47, పిస్టల్, గ్లో 17, కార్బన్ , ఇన్సాస్ రైఫిల్, మల్టీ గ్యాస్ గన్ లాంచర్, గ్రెనేడ్ తదితర ఆయుధాలు), మాబ్ నిi కంట్రోల్ చేసే వజ్ర వాహనం, రైట్ గేర్ ఎక్విప్మెంట్స్ ప్రదర్శించారు. నైట్ విజన్, సాటిలైట్ ఫోన్, స్కానర్, వి.హెచ్.ఎఫ్ సెట్, రోబో డ్రెస్ ప్రదర్శనలో ఉంచారు. బాంబ్ డిస్పోజల్ టీం వినియోగించే డీప్ సెర్చ్ మెటల్ డిటెక్టర్, డిఫ్యూజ్ అండ్ సేఫ్టీ ఎక్విప్మెంట్, బాంబ్ సూట్, టెలిస్కోప్ మ్యానిపులేటర్, రిమోట్ వైర్ కట్టర్‌లను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహన్‌రావు, ఎస్‌బి డీఎస్పీ బి.అప్పారావు, ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్లు బాల సూర్యారావు, మన్మధరావు, రామకృష్ణారావు, సంజీవరావు, అనకాపల్లి టౌన్ ఎస్‌హెచ్‌ఓ విజయ్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, రూరల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, కసింకోట ఎస్‌హెచ్‌ఓ స్వామి నాయుడు, ఎస్సైలు ఈశ్వరరావు, ఆదినారాయణ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభసాటి

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన పంటలతో రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుందని ప్రకృతి వ్యవసాయం శాఖ మాస్టర్ ట్రైనర్ సిరసపల్లి అప్పలరాజు అన్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్, మండల ఆఫీసులు, మున్సిపల్ ఆఫీసుల ద్వారా అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి మార్కెటింగ్ చేసుకునే అవకాశంపై అనకాపల్లి మండలం పాపయ్యపాలెం, పాపయ్య సంతపాలెం, మామిడిపాలెం గ్రామాలలో రైతులకు వివరించారు. రసాయనిక పదార్థాల అధికంగా ఉపయోగించడం వల్ల బీపీ, షుగరు, గుండెపోటు వంటి వ్యాధులకు గురికావడం జరుగుతుందని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన ఉత్పత్తులను ఆర్గానిక్ మేళాలో కూడా రైతులు అమ్ముకొని అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి మల్ల నాగేశ్వరరావు, ఐ సి ఆర్ పి విల్లూరు వీరు నాయుడు, సత్యవేణి, సాయి శ్యామల, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

జగన్ పాలన వల్ల రూ.11,828 కోట్ల విద్యుత్ భారం

ప్రజాశక్తి-అనకాపల్లి : గత వైసిపి ప్రభుత్వ పాలన వల్ల కూటమి ప్రభుత్వంపై రూ.11,828 కోట్ల భారం పడిందని అనకాపల్లి టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏపీఈఆర్‌సి చైర్మన్ సివి నాగార్జున రెడ్డి గత ఫిబ్రవరిలో 2022-23లో ఇంధన సర్దుబాటుకు, విద్యుత్ చార్జీలు పెంచుకోవడానికి ప్రతిపాదన పెట్టినప్పటికీ, ఎన్నికల్లో జగన్‌కి వ్యతిరేకంగా ఓటర్లు తిరుగుబాటు చేస్తారనే ఉద్దేశంతో అప్పుడు అమలు చేయకపోవడంతో ఆ భారం కూటమి ప్రభుత్వంపై పండిందని తెలిపారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ, బిజెపి నాయకులు బొడ్డేడ అప్పలనరసయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలం ఊడేరు గ్రామంలో సర్వేనెంబర్ 211ను ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 33లో ఉన్న ప్రభుత్వ భూమి కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ఆక్రమణ చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని శనివారం తహశీల్దారు విజయ్ కుమార్‌కు ఆ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ భూమిని జిల్లా సర్వేయర్‌తో సర్వే జరిపించాలని కోరారు. లేఔట్ చుట్టూ సదరు వ్యక్తులు ప్రహరీ నిర్మిస్తున్నారని, ఆ గోడ ఏ స్థలంలో ఉందో సర్వే నిర్వహించాలన్నారు. ఇప్పటికే జిల్లా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిగిరిశెట్టి కృష్ణమోహన్, మాజీ ఉపసర్పంచ్ దండుపాటి గంగరాజు, టి.శ్రీనివాసరావు జానకిరావు, సంతోష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గవరపాలెం మహాత్మ జ్యోతి బాపూలే సంక్షేమ గురుకుల హైస్కూల్ విద్యార్థులకు అబ్దుల్ కలాం జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, మెమెంటోలు శనివారం అందజేశారు. కార్యక్రమంలో జగన్నాథ స్వామి ఆలయ చైర్మన్ దాడి బుజ్జి, అతిథులు ఆడారి బుచ్చిరాం, బుద్ద జోగి నాయుడు, వాసుపల్లి తాతయ్య, పాఠశాల హెచ్ఎం డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థుల ఎంపిక


పాఠశాల ప్రిన్సిపల్‌తో ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి- సబ్బవరం
స్థానిక బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ రామకృష్ణ తెలిపారు. అనకాపల్లిలో ఈ నెల 24న ఎస్‌జిఎఫ్ నిర్వహించిన ఉమ్మడి జిల్లాల బాలురు, బాలికల టెన్నికాయిట్ జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన పి సాగర్ అండర్ -17, ఎస్ గిరీష్, ఒ రవి కిషోర్ అండర్ -14, పి ప్రవీణ్ కుమార్ అండర్-19 విభాగాల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు వి.సూర్యనారాయణ, సిఎల్ఎన్.ప్రసాద్‌లను శనివారం ప్రిన్సిపల్, సిబ్బంది అభినందించారు.

కశింకోట : కశింకోట జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ముగ్గురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం ఎంఎన్.స్వర్ణకుమారి తెలిపారు. రోప్ స్కిప్పింగ్‌కు ఆర్. భవాని, ఎస్.గ్రేష్మ వాలీబాల్ పోటీలకు వి.వేదిక ఎంపిక కాగా, వారిని హెచ్ఎం, ఉపాధ్యాయులు శనివారం అభినందించారు.


ఎంపికైన విద్యార్థులతో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు

పారిశ్రామిక అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : అనకాపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు ఎంపీ సిఎం.రమేష్ అన్నారు. మండలంలోని పి.భీమవరం గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈర్లే శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ అభినందన సభలో సీఎం రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రధాని నరేంద్ర మోడీ వచ్చే నెల రోజుల్లో అనకాపల్లి జిల్లా, నక్కపల్లిలో కొత్తగా మంజూరైన ఇండస్ట్రియల్ కారిడార్‌కు శంకుస్థాపనకు హాజరవుతారని చెప్పారు. మరిన్ని భారీ పరిశ్రమలు జిల్లాకు వస్తున్నట్లు చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు సాగునీరు, తాగునీరు కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో చోడవరం, మాడుగుల ఎమ్మెల్యేలు కేఎస్ఎన్ఎస్.రాజు, బండారు సత్యనారాయణ మూర్తి, రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, ఎపిఐఐసి ఎఫ్‌ఐడిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, జనసేన ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు, ఎమ్మెల్సీ పాకలపాటి రఘు వర్మ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీష్, కేతినేని సురేంద్రమోహన్, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో పరిశ్రమల పాత్ర అభినందనీయం

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి- అనకాపల్లి

సామాజిక సేవలో పరిశ్రమల పాత్ర అభినందనీయమని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ అన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతగా జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్న పరిశ్రమలను అభినందిస్తూ శనివారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ పరిశ్రమలు సామాజిక బాధ్యతగా భవిష్యత్తులలో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగించాలని కోరారు. జిల్లాలోని విద్యార్థి వసతి గృహాలలో మౌలికసదుపాయాలు కల్పన పనులు చేపట్టాలని కోరారు. వివిధ కంపెనీల నుండి సేకరించిన సుమారు రూ.50 లక్షల విలువ చేసే 30వేల దోమ తెరలను జిల్లాలోని గిరిజన గ్రామాలు, వసతిగృహాల్లో పంపిణీ చేయడం వల్ల మలేరియా కేసులను తగ్గించగలిగినట్లు తెలిపారు. జిల్లా ఆర్థికాభివృద్ధికి పరిశ్రమలు కీలకమని, జిల్లా యంత్రాంగం వారికి కావలసిన సహాయ, సహకారాలను ఎల్లవేళలా అందిస్తుందని చెప్పారు. సామాజిక సేవాకార్యక్రమాలు చేపట్టడానికి ప్రతిపాదనలు తయారు చేసి అందిస్తామని తెలిపారు. విజయవాడ వరద బాధితులకు జిల్లా నుండి వివిధ పరిశ్రమలు సుమారు రూ.కోటి ఎనిమిది లక్షలు ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, కంపెనీల ప్రతినిధులు మాట్లాడారు. అనంతరం పరిశ్రమల ప్రతినిధులకు జిల్లా కలెక్టరు జ్ఞాపిక, పశంసాపత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, ముఖ్యప్రణాళిక అధికారి బి.రామారావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు జి. నాగరాజారావు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.



మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న బిసి నాయకులు

మంత్రి డోలాను కలిసిన బిసి నాయకులు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయస్వామి విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా విచ్చేసిన సందర్భంగా గవర్నర్ బంగ్లాలో శనివారం టిడిపి నాయకులు కలిశారు. కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు, అనకాపల్లి పార్లమెంటరీ బీసీ సగర సాధికారిక కన్వీనర్ నక్క పెంటయ్య, అనకాపల్లి పార్లమెంటరీ సగర సాధికారిక సభ్యులు నక్క ప్రసాదు, సాదర బోయెనురాంబాబు పాల్గొన్నారు.

28న రక్తదాన, వైద్య శిబిరాలు

ప్రజాశక్తి-కశింకోట : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 28న సోమవారం ఉదయం 7 గంటలకు కశింకోట పంచాయతీ ఎదురుగా ఉన్న కళ్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు స్థానిక సిఐ స్వామినాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సంఘ సేవకులు, ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.

పురుగు మందుల షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని కాశీపురం, దేవరపల్లిలో ఉన్న వెంకటరోహిణి పురుగుమందులు షాపును శనివారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం పురుగు మందులు బాటిల్స్‌ను తనిఖీ చేసి కాల పరిమితి అయినది లేనిది పరిశీలించారు. ఆ పురుగు మందులు యొక్క కొన్ని నమూనాలును తీసి, వాటిని పురుగు మందులు ప్రయోగశాలకు పరీక్షలు నిమిత్తం పంపడం జరిగింది. మండలంలోని లైసెన్సు దుకాణ యజమానులు అందరూ ప్రస్తుతం వరి పంటకు ఆకు ముడత, దోమపోటు, పాముపొడ తెగుళ్ల ఎక్కువ వస్తున్న కారణంగా రైతులకు నాణ్యమైన పురుగు మందులు అందుబాటులో ఉంచాలని, రైతు డబ్బులు చెల్లించిన తరువాత రైతుకు బిల్ ఇవ్వాలని, ధరలు పట్టిక క్రమంగా రాసి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏతఓ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెంజెరువు కలుషితం కాకుండా కాపాడుకోవాలి

ప్రజాశక్తి - యలమంచిలి : మున్సిపాలిటీలో అతిపెద్ద నీటి వనరైన పెంజెరువు కలుషితం కాకుండా చూసుకోవలసిన బాధ్యత పౌరులపై ఉందని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు పిలుపునిచ్చారు. యలమంచిలిలో బహిరంగ మలవిసర్జన లేకుండా చూడాలన్నారు. మంచినీటి పైపుల లీకేజీలుంటే వెంటనే సరిచేయాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు. శనివారం ఉదయం ఏడు గంటలకు జరిగిన స్వచ్ఛతాహి సేవలో భాగంగా మాస్ క్లీన్‌నెస్ డ్రైవ్‌లో భాగంగా చెరువులోకి కలుషిత నీరు వెళ్లే సీవేజ్ కాల్వను శుభ్రపరిచారు. రెండు పక్కల గట్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, ఆరెపు గుప్తా, కౌన్సిలర్లు సీర ప్రసన్న, కొరారు నాగమణి, కొండబాబు, సిల్లా కనకమణి త్రినాథ్, మజ్జి రామకృష్ణ, శానిటరీ ఇనస్పెక్టర్ పల్లా శ్రీనివాస్, టిపిఒ శ్రీలక్ష్మి, ఏఇ గణపతి సుబ్బారావు, మేనేజర్ విజయకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా గౌరీ పరమేశ్వరుల ఉత్సవం

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని గొందుపాలెంలో గౌరీ పరమేశ్వరుల ఉత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో జరిగింది. గత 11 రోజులుగా పూజలు నిర్వహించిన అనంతరం శనివారం అన్నదానం జరిగింది. సాయంత్రం శ్రీదండు ముత్యాలమ్మ మహిళా కోలాటం బృందం సభ్యుల ప్రదర్శనలు జరిగాయి. గౌరీ పరమేశ్వరులను మేళతాళాలతో ఊరేగించి రాత్రికి నిమజ్జనం చేశారు.

కశింకోట : మండలంలోని పరవాడపాలెం, జమ్మాదులపాలెం గ్రామాలలో గౌరీ పరమేశ్వరుల మహోత్సవం సందర్భంగా స్వామి వారిని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, నియోజకవర్గం నాయకులు బీమరశెట్టి రామకృష్ణ (రాంజీ), జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు దాడి రత్నకర్ వేర్వేరుగా దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గొంతిని శ్రీనివాసరావు, కాయల మురళి, ఉగ్గిని రమణ మూర్తి, వేగి గోపికృష్ణ, కర్రి సత్య నారాయణ, నైనముశెట్టి రమణరావు, ఉల్లింగల రమేష్, బలిజ మంగ మునిలినాయడు ఎల్లొన్నారు.

పాల సేకరణ ధర తగ్గించడం సరికాదు

- 29న మహాధర్నాను జయప్రదం చేయండి
- జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావు

ప్రజాశక్తి-యలమంచిలి : జిల్లాలో రైతులకు పంటలు కిట్టుబాటు కాక పాడిపై శ్రద్ధ చూపి పాల ఉత్పత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తరుణంలో వేలాది మంది రైతులకు నష్టం చేకూరుస్తూ పాల సేకరణ ధర తగ్గించడం దుర్మార్గమని ఏపి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావు పేర్కొన్నారు. శనివారం ఆయన సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ శివాజీతో కలిసి మండలంలోని సోమలింగపాలెం పాల సేకరణ కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనస్ సంవత్సరానికి రెండు సార్లు ఇవ్వాలని, ఫీడ్ రేట్లు తగ్గించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో మండలంలోని జంపపాలెం, రామారాయుడు పాలెం, తురంగల పాలెం, కొక్కిరాపల్లి, పెద్దపల్లి, పోతిరెడ్డిపాలెం, రుక్మిణీపురం, కృష్ణాపురం, నాయనమ్మపాలెం, రేగుపాలెం గ్రామాల్లో పాలరైతులతో సమస్యల గురించి చర్చించారు. కార్యక్రమంలో బి.శ్రీను, డి.ఆదిబాబు, కర్రి కళావతి, టి. పరమేశ్వరరావు, కాళ్ల నాగమణి, అమ్మాజీ తదితం రైతులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న కర్రి అప్పారావు

'విజయశ్రీ'లో లిఫ్ట్ బాగు చేస్తుండగా ప్రమాదం

గాయపడిన కార్మికునికి మెరుగైన వైద్యం అందించాలి : సిఐటియు

ప్రజాశక్తి-పరవాడ

పరవాడ రాంకీ ఫార్మాసిటీలోని విజయశ్రీ ఆర్గానిక్స్ పరిశ్రమలో శుక్రవారం లిఫ్ట్ మరామ్మత్తులు చేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. పరిశ్రమలోని లిఫ్ట్ మొరాయించడంతో కనకారావు అనే కార్మికుడు ఒక రాడ్ సహాయంతో సరిచేస్తుండగా, లిఫ్ట్ ఒక్కసారిగా 20 మీటర్ల కిందకు పడిపోయింది. దీంతో కనకారావుకు బలమైన గాయాలయ్యాయి. గాయపడ్డ కార్మికుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ ఘటనపై ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పోలీసు శాఖల అధికారులు సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. గాయపడ్డ కార్మికుడు కోలుకునే వరకు పూర్తిస్థాయిలో వేతనం చెల్లించాలని కోరారు.

మాజీ మంత్రి మోపిదేవిని కలిసిన చింతకాయల

ప్రజాశక్తి-పరవాడ : విశాఖపట్నంలోని దసపల్లా హోటల్‌లో మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణని రాష్ట్ర మత్స్యకార నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు, చింతకాయల అప్పారావు, ఒలిశెట్టి అప్పలరాజు, కణితి చినసోమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు

ప్రజాశక్తి-కశింకోట : బయ్యవరం సాగర్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ సీనియర్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ పాండురంగారావు మాట్లాడుతూ మండలంలోని 13 ఉన్నత పాఠశాలలు ఉండగా, ప్రతి పాఠశాలకు 3 బహుమతులు చొప్పున అందజేస్తున్నామని తెలిపారు. ప్రథమ బహుమతి రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.15వేలు, తృతీయ బహుమతి రూ.10వేలు చొప్పున ఒక్కో పాఠశాలకు రూ.45వేలు విద్యార్థులకు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు పి.వెంకట సురేష్, కెఎస్ఎన్.మూర్తి, హెచ్ఎం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం



టిడిపి సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల

ప్రజాశక్తి- అనకాపల్లి

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్లో శనివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం పొందడం ద్వారా కార్యకర్తల జీవితానికి భరోసా లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఏపియుఎఫ్ఐడిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు. అనకాపల్లి లక్ష్మీనారాయణ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ సభ్యత్వ నమోదు ప్రారంభించారు.

బుచ్చయ్యపేట : మండలంలోని మంగళాపురం గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదును విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి దాకారపు నాగేశ్వరి దేవి, టిడిపి నాయకులు గోకవాడ కోటేశ్వరరావు, దొంకిన అప్పలనాయుడు, తమరాన దాసు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లి టిటిడి కళ్యాణ మండపంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, చరకాన సూర్యనారాయణ, చల్లా నానాజీ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మాజీ జెడ్పిటిసి పోతల పాత్రునాయుడు, నాయకులు పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని ఇరువాడ వద్ద గల ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండి బాబ్జి ప్రారంభించారు. టిడిపి బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గండి వంశీ దీప్, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, పైల జగన్నాధరావు, రెడ్డి నారాయణరావు, గండి దేముడు, బర్నికాన సాయినాథరావు, పడాల వెంకటరమణ, రేసుపూడి రమణ, దాడి కన్నంనాయుడు, పల్లా తాతారావు పాల్గొన్నారు.

యలమంచిలి : యలమంచిలి టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ సభ్యత్వ నమోదును నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, నాయకులు కర్రి సాయికృష్ణ, రాజాన రమేష్‌కుమార్, ధూళి రంగనాయకులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పివిజి కుమార్, రొంగలి మహేష్, బత్తి వెంకటరమణ, దాడి ఎరుకు నాయుడు, దోకల నరసింహామూర్తి పాల్గొన్నారు.

కశింకోట : కశింకోటలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వేగి గోపీకృష్ణ, సిదిరెడ్డి శ్రీను, తాకాసి కృష్ణ, కాండ్రేగుల సతీష్ పాల్గొన్నారు. ముందుగా జాతీయ రహదారిలో ఉన్న ఎన్‌టిఆర్, బసవతారకం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నక్కపల్లి : నక్కపల్లిలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి, టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడిపి కోఆప్షన్ మాజీ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, మీగడ సత్తిబాబు పాల్గొన్నారు.

గోపాలపట్నం : గోపాలపట్నంలోని విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భీమునిపట్నం : స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోరాడ రాజబాబు, గాడు వెంకటప్పుడు, డిఎవి రాజు, తదితరులు పాల్గొన్నారు. మొబైల్ ద్వారా ఎమ్మెల్యే గంటా పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు.

ఆరిలోవ : తోటగరువు టిడిపి కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యాన సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, ఏడువాక సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

పశుగణనకు సహకరించాలి



చీడికాడలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నేతలు, అధికారులు

ప్రజాశక్తి -నక్కపల్లి : 21వ అఖిలభారత పశుగణనను రైతులు, జీవాల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు నాయకులు కోరారు మండలంలోని ఉపమాకలో శనివారం పశుగణన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. పశు వైద్య సిబ్బంది గేదెలు,ఆవులు, మేకలు, గొర్రెలు, కోళ్ల తదితర 16 రకాల పశువులు, జీవాలను లెక్కించి యాప్ లో నమోదు చేస్తారన్నారు. పశు బీమా, తదితర పథకాలు లబ్ధి పొందేందుకు చేపట్టనున్న పశుగణన అవసరమన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ వీరబాబు, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, పంచాయతీ కార్యదర్శి జయప్రకాష్, తాతారావు, దొరబాబు,వెటర్నరీ అసిస్టెంట్ ద్వారక పాల్గొన్నారు.

చీడికాడ : మండలంలోని,జైతవరం గ్రామంలో శనివారం 21వ భారత పశుగణన పోస్టరును గ్రామ సర్పంచ్ కోడూరు సత్యవతి, ఎంపిటిసి పైలా ముత్యాల నాయుడు, పంచాయతీ కార్యదర్శి కొల్లి నవీన్ కుమార్ ఆవిష్కరించారు.

పశుగణనను పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ సహాయకులు ముర్త శ్రీనివాసరావు అన్నారు. ఇంటింటికీ వచ్చి పశుగణనపై చేసి స్టిక్కర్లను అంటిస్తారని, పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకుని పశగణనకు సహకరించాలన్నారు. కురచా రామకృష్ణ, టిడిపి నేత రెడ్డి కాశి, సచివాలయ సిబ్బంది, ఎ.రమణబాబు, బి కల్యాణి, త్రినాధ్, రమణ పాడి రైతులు పాల్గొన్నారు

కొత్తకోట: రావికమతం మండలంలో కవగుంట గ్రామంలో శనివారం 21వ అఖిల భారత పశు గణన పోస్టర్‌ను ఆవిష్కరించారు. రావికమతం వెటర్నరీ ఎడి పుష్ప ఆదేశాల మేరకు కొమిర సచివాలయ వెటర్నరీ సహాయకులు దేవుడు ఆధ్వర్యంలో పశుగణన నిర్వహించారు. సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు మాట్లాడుతూ కార్యక్రమాన్ని ప్రజ లందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

ఆనందపురం : మండలంలోని వేములవలస పంచాయతీలో పశుగణన సర్వే శనివారం నుంచి ప్రారంభమైంది. ఈ మేరకు సచివాలయ వెటర్నరీ ఉద్యోగి సుబ్రహ్మణ్యం, పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలాఖరు వరకు ఈ సర్వే ఉంటుందన్నారు. ప్రతి గ్రామానికి పశు వైద్య సిబ్బంది వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ రైతులందరూ సర్వేకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కొత్తకోట పిఎసిఎస్ కార్యదర్శిపై ఫిర్యాదులు

ప్రజాశక్తి -కొత్తకోట : రావికమతం మండలం కొత్తకోట పిఎసిఎస్ కార్యదర్శి గుర్రాల రఘుపై పలు ఫిర్యాదులు అందుతున్నాయి. రుణ దాతల నుంచి వ్యవసాయ రుణాలు వసూళ్ల పేరుతో దురుసుగా మాట్లాడడంతో పాటు అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలతో బాధితులు పలు ఫిర్యాదులు చేస్తున్నారు. నెల రోజులు వ్యవధిలో మూడు ఫిర్యాదులు అందడంతో సంబంధిత జిల్లా సహకార అధికారులు విచారణ చేపట్టడంతో తీవ్ర సంచలనం రేకెత్తిస్తోంది. ఫోన్‌పే ద్వారా ముడుపులు తీసుకున్నారంటూ రుజువులతో సహా బాధితులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. కొన్నాళ్ల కిందట ఈ పిఎసిఎస్‌లో రూ కోటి 50 లక్షలకు పైగా కుంభ కోణం జరిగింది. అప్పటి పాలక వర్గంతో పాటు పలువురు సిబ్బంది కేసులలో ఇరుకున్నారు. ప్రస్తుతం పిఎసిఎస్ గాడిలో పడుతున్న తరుణంలో కార్యదర్శి వసూళ్లతో పిఎసిఎస్ మనుగడకు ముప్పు తప్పదని పలువురు వాపోతున్నారు.

కొత్తకోట పిఎసిఎస్ కార్యదర్శిగా గ్రామానికి చెందిన గుర్రాల రఘు విధులు నిర్వహిస్తున్నారు.ఇతనే జెడ్ బెన్నవరం శివారు కిత్తంపేట, బెన్నవరం గ్రామాలకు రుణాలు రికవరీ సూప ర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గంపవానిపాలెం మాజీ సర్పంచ్, సభ్య రైతు గవిరెడ్డి కొండ నాయుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన కొత్తకోట పిఎసిఎస్‌లో వ్యవసాయ రుణం తీసుకున్నారు. అనారోగ్య పరిస్థితితో సకాలంలో చెల్లించ లేకపోయారు. దీనిపై కార్యదర్శి రఘు రాత్రి సమయంలో తరచూ ఫోన్ చేసి రుణం చెల్లించాలని లేదంటే ఇల్లు ఇతర ఆస్తులు వేలం వేస్తామని వేధించడం వల్లే కొండనాయుడు తీవ్ర ఒత్తిడికి గురై మృతి చెందారని అ రైతు భార్య గవిరెడ్డి వరహాలమ్మ జిల్లా సహకార బ్యాంకు అధికారు లకు ఫిర్యాదు చేసింది. దీనిపై అ శాఖ అధికారులు ఇటీవల విచారణ చేపట్టారు...

అలాగే గంపవాని పాలెం, కిత్తం పేట గ్రామాలకు చెందిన మరో ఇద్దరు సభ్య రైతులు వంటాకుల మహేష్, మారోజు సత్తిబాబు తదితరులు తమ రుణాలు చెల్లింపులో కార్యదర్శి తమను ఇబ్బందు లు పెట్టారని, అప్పు) చెల్లించిన తర్వాత నర్సీపట్నం రిజిస్టర్ కార్యా లయం లో తనఖా పెట్టిన ఆస్తి పత్రాలు మార్ట్ గేజ్



విచారణకు హాజరైన ఫిర్యాదుదారులు

రద్దుకు తమ వద్ద లంచం అడిగి తీసుకున్నారని ఫోన్ పే ఆధారం తో ఫిర్యాదు చేశారు.. దీనిపై విచారణ చేసి కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పలువురు సభ్య రైతుల సంతకాలతో కూడిన ఫిర్యా దును జిల్లా సహకార బ్యాంకు అధికారు లకు అంద జేశారు. తమ ఆస్తి పత్రాలు తనఖా పెట్టుకొని రుణాలు మంజూరు చేయాలన్నా, అప్పు తీర్చిన తర్వాత పత్రాలు ఇవ్వడానికి సైతం కార్యదర్శి వేధింపులకు పాల్పడుతూ, ముడుపులకు డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదులో లిఖిత పూర్వకంగా అధికారులకు తెలిపారు. కార్యదర్శిపై వెల్లువెత్తిన ఆరోపణలపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో జిల్లా సహకార బ్యాంకు అధికారులు ఏ చర్యలు తీసుకుంటారోనని సభ్యరైతులు అంటున్నారు.

పలు గ్రామాల్లో 'స్వచ్ఛతా హీ సేవా'



కోటవురట్లలో పరిశుభ్రతా పనులు

ప్రజాశక్తి-నక్కపల్లి : ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఒ డి సీతారామరాజు అన్నారు. మండలంలోని నక్కపల్లి, దేవవరం, ఉపమాక గ్రామాల్లో శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. చెత్త, పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ మాజీ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, సర్పంచ్ వీరబాబు, టిడిపి నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, శ్రీను, పంచాయతీ కార్యదర్శి జయప్రకాష్, అధికారులు పాల్గొన్నారు.

కొత్తకోట : మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామంలో శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు.మండలంలో కొత్తకోట గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించడంతో సర్పంచ్ కోన లోపరాజు, ఉపసర్పంచ్ పందల దేవ పంచాయతీ కార్యదర్శి జ్యోతిశ్వర్ రెడ్డి పంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది, 10 సచివాల యాల ఉద్యోగులు తదితరులు స్థానిక పారిశుధ్య సిబ్బందితో కలిసి పరిశుభ్రతా పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శి జ్యోతిశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన, మురుగు కాలువల్లో చెత్తను వేసే పద్ధతికి ప్రజలందరూ స్వస్తి పలకాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు.

కోటవురట్ల: మండలంలో స్వచ్ఛతా హీసేవా కార్యక్రమం పలు గ్రామాలలో శనివారం మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు మండల కేంద్రంలో పాల్గొని, మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు గ్రామస్తులు సహా సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు, కార్యక్రమంలో ఎంపిడిఒ కాశీ విశ్వనాథరావు, ఇఒపిఆర్‌డి నరసింహ, కార్యదర్శులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గొలుగొండ : మండలంలోని ఏఎల్.పురం పంచాయతీలో శనివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. సర్పంచ్ లోచల సుజాత మాట్లాడుతూ, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోడ్లపై చెత్తను వేయకుండా పారిశు ధ్య సిబ్బందికి అందించాలన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై దృష్టి పెట్టాలి : డిపిఒ

సబ్బవరం: గ్రామాల్లో పారిశుధ్యం, డ్రైనేజీల నిర్వహణపై దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీష రాణి అధికారులను ఆదేశించారు. సబ్బవరం మేజర్ పంచాయతీ డంపింగ్ యార్డ్‌ను శనివారం ఆమె సందర్శించారు. పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బందితో కలిసి డంపింగ్ యార్డులో ఆమె శ్రమదానం చేశారు. సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్బవరం డంపింగ్ యార్డ్‌లో నిల్వ ఉన్న చెత్తను విద్యుత్ తయారీ కేంద్రానికి తరలించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిపిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి, ఎంపీడీవో పి.పద్మజ, ఈఓపిఆర్డి చైతన్య, పంచాయతీ ఈవో కె.శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్లు టి.శేఖర్, ఎం.అక్కుబాబు పాల్గొన్నారు.

దేవరాపల్లి : గ్రామాలల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎంవి.సువర్ణరాజ్ తెలిపారు. దేవరాపల్లి గ్రామ సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపిటీసీ మొల్లి కృష్ణమూర్తితో కలిసి స్థానిక చెత్త సంపద తయారీ కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో ఈఓ అనంత ఉమాదేవి, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ పివిపి త్రినాధ్ పాల్గొన్నారు. మండలంలోని మషిడిపల్లి, కాశీపురం గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు జరిగాయి. గ్రామాల సర్పంచులు సోమిరెడ్డి గోవింద, ఆదిరెడ్డి వరలక్ష్మి, ఉప సర్పంచ్ సింహాచలం నాయుడు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండల కేంద్రం బుచ్చయ్యపేటలో డిపిఓ ఆదేశాల మేరకు శనివారం ఉదయం అధికారులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఎంపీడీవో వి విజయలక్ష్మి, సర్పంచ్ సుంకర లక్ష్మి, ఈవో లవరాజు తదితరులు స్వయంగా చీపురు పట్టి చెత్తాచెదారాలను, పిచ్చి మొక్కలను తొలగించారు. రోడ్డు పక్కన బహిరంగ మలవిసర్జనకు పాల్పడితే చర్యలు తప్పవని ఎంపీడీవో విజయలక్ష్మి హెచ్చరించారు.

అనకాపల్లి : అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామంలో శనివారం మాస్ క్లీనింగ్ చేపట్టారు. జిల్లా పంచాయతీ అధికారి శిరీష పాల్గొని సుమారుగా 100 మంది స్వీపర్లు మూడు సచివాలయాల సిబ్బంది శానిటేషన్ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా అధికారి నాగలక్ష్మి, ఈవోపిఆర్‌డి పివివిఎస్ ప్రసాద్, గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, ఈవో ఎం.సత్య ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండలంలోని హరిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది శనివారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య విస్తరణాధికారి సూరిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య బోధకులు రామలక్ష్మి, ఆశా నోడల్ ఆఫీసర్ సునీత, ఆరోగ్య పర్యవేక్షకులు ఉమా మహేష్, సిబ్బంది గణేష్, నాగేశ్వరరావు పాల్గొనారు.

వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు వివరిస్తున్న వ్యక్తిత్వ వికాస నిపుణులు సురేష్

ప్రజాశక్తి-నక్కపల్లి :మండలంలోని ఉద్దండపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి.సత్యారావు ఆధ్వర్యంలో శనివారం 10 వతరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహించారు. వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులు జరజపు సురేష్ అవగాహన కల్పించారు. 10 వ తరగతిలో మెరుగైన ఫలితాల సాధనకు ఎటువంటి ఆందోళన చెందకుండా, ఒత్తిడి లేకుండా ఏ విధంగా విద్యను అభ్యసించాలి తదితర అంశాలను వివరించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. పదవ తరగతి అనంతరం విద్యార్థులకు ఉజ్జ్వల భవిష్యత్ ఉండాలంటే,వారి ఆసక్తి మేరకు ఏరంగంలో రాణించాలంటే ఏయే కోర్సులను ఎలా సంసిద్ధులు కావాలో విద్యార్థులకు వివరించారు కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ వెలగా శ్రీను, కోఆప్షన్ సభ్యులు రమణ, పొడగట్ల వీరబాబు, ఉపాధ్యాయులు శేఖర్, వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సంపదను సృష్టించుకోవాలి

ప్రజాశక్తి- నక్కపల్లి: సంపద తయారీ కేంద్రాల ద్వారా పంచాయతీలకు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ఎంపిడిఒ డి సీతారామరాజు అన్నారు. శనివారం మండలంలోని ఉపమాకలో డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. వర్మి కంపోస్టు తయారీ విధానాన్ని పరిశీలించారు. వాటరింగ్ చేయాలని, వర్మి కంపోస్ట్ రిలీజ్ తేదీని ప్రదర్శించాలని సూచించారు. గ్రామాల్లో తడి,పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించి సంపదను సృష్టించుకోవాలన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ వీరబాబు, తాతారావు, పంచాయతీ కార్యదర్శి జయప్రకాష్ పాల్గొన్నారు.

నాగన్నదొరపాలెంలో రీసర్వే గ్రామసభ

ప్రజాశక్తి-గొలుగొండ :మండలంలోని నాగన్నదొరపాలెం గ్రామంలో రీసర్వే భూసమస్యలపై రెవెన్యూగ్రామసభను శనివారం నిర్వహించారు. తహశీల్దార్ శ్రీనివాసరావు నేరుగా 28 దరఖాస్తులు రైతుల నుండి స్వీకరించారు. గతంలో నిర్వహించిన రీసర్వేలో భూములు హెచ్చుతగ్గులుపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయని, అన్నదమ్ములు భూములు పంపకాలు విషయంలో రీసర్వేలో తప్పులు జరిగాయన్నారు. ఐదుగురు అన్నదమ్ములకు చెందిన భూమి అన్నయ్య ఇసంశెట్టి నూకరాజుకు పేరున రీ సర్వేలో నమోదు చేశారని, అలాగే మాకిరెడ్డి అయ్యప్పకు చెందిన 52 సెంట్లు భూమి, మాకిరెడ్డి వెంకట సత్య రామకృష్ణ పేరుపై వారసత్వం భూమిగా తప్పుడు పట్టాదారు పుస్తకం ఇవ్వడంపైన ఫిర్యాదులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కొండబాబు, రీ సర్వే డిటి కొండబాబు, మండల సర్వేయర్ సత్యనారాయణ, వీఆర్వోలు అప్పారావు,నారాయణరావు, గ్రామ తలయారీలు, ఉప సర్పంచ్ మాకిరెడ్డి వరహాలబాబు, పలువురు కుటమి ప్రభుత్వం నాయకులు రైతులు పాల్గొన్నారు.

అమ్మవార్ల ఆలయం ప్రారంభం

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని అమలాపురంలో కనకమహాలక్ష్మి, బంగారమ్మ, నూకాలమ్మ నూతన ఆలయ ప్రారంభం, విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని రెండవ రోజు శనివారం ఆలయంలో పురోహితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో దంపతులు తరలివచ్చి హోమంలో పాల్గొన్నారు. ఆదివారం ఉదయం విగ్రహ ప్రతిష్ట, అనంతరం అన్న సమారాధన నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

పాముకాటుతో అస్వస్థత

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని సీతంపాలెం గ్రామానికి చెందిన మేకల రమణ శనివారం పాముకాటుకు గురై అస్వస్థత పాలయ్యాడు. శనివారం తోటి కూలీలతో కలిసి పనిలోకి వెళ్ళాడు.తోటలో చెత్తను తొలగిస్తుండగా రమణను పాము కాటు వేసింది. స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు.

రేగుతున్న ఇసుక దుమారం

అధికార, విపక్ష నేతల పరస్పర ఆరోపణలతో గరంగరం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : ఇసుక దొంగల ఎవరంటూ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ముందూ ఆరోపణలు చేస్తుంటే, ఐదు రోజులుగా అక్రమంగా ఇసుక తరలిపోతుందంటూ మాజీ ఎమ్మెల్యే గణేష్ ఆరోపణలు చేస్తున్నారు. ప్రస్తుతం 50వేల టన్నుల ఇసుక రాజకీయం దుమారం రేపుతోంది. దీనిపై అధికారులు పొంతన లేని మాటలు స్థానికులకు విస్మయానికి గురిచేస్తున్నాయి. గబ్బాడ ఇసుక పాయింట్‌లో నిల్వలపై గత ప్రభుత్వ హయాంలో సరైన లెక్కలు చూపకపోవడంతో రూ.18 కోట్ల జరిమానా విధించారని కూటమి నాయకులు బహిరంగంగానే విమర్శించారు. శుక్రవారం రాత్రి 6 నుంచి 7 గంటల సమయంలో ఇసుక లారీలకు లోడ్ అవుతున్నట్లు వీడియోలు చిత్రీకరించారు. ఆ సమయంలో కొంతమంది వైసీపీ నాయకులు అక్కడికి చేరుకోవడంతో, ఇసుక అక్రమాలకు పాల్పడుతున్న తెలుగుదేశం నాయకులు జారుకున్నారని శనివారం మాజీ ఎమ్మెల్యే గణేష్ విమర్శించారు. దీనిపై రూరల్ సీఐ రేవతమ్మకు మాజీ ఎమ్మెల్యే గణేష్ ఫిర్యాదు చేశారు. మీడియాతో మాట్లాడుతూ ఇసుక రీచ్లో శు క్రవారం రాత్రి 7 గంటల సమయంలో అక్రమంగా లారీలో లోడ్ చేస్తున్నారని, తెలుగు దేశం పార్టీ నాయకుల అండదండలతోనే ఇది జరుగుతుందని ఆరోపించారు. ఐదు రోజులుగా పెద్ద ఎత్తున ఇసుకను తెలుగుదేశం నాయకులు దోపిడి చేశారన్నారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో సీసీ కెమెరాల నిఘాలో గబ్బాడ ఇసుక రీచ్ ఉన్నప్పటికీ ఇసుక దోపిడి జరుగుతుండడంతో, దీని వెనుక స్పీకర్ అయ్యన్నపాత్రుడు అండదండలు ఉన్నాయని ఆరోపించారు. ఇసుక దోపిడికి నైతిక బాధ్యత వహిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన పదవికి రాజీనామా చేయాలని గణేష్ డిమాండ్ చేశారు. ఇసుక దోపిడిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, ఇక్కడ న్యాయం జరగకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని వెల్లడించారు. అపుడు ఎమ్మెల్యేతోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైసీపీ నాయకులు కోనేటి రామకృష్ణ, మాకిరెడ్డి బుల్లిదొర, తమరాన అప్పలనాయుడు, వైసీపీ కార్యకర్తలు ఉన్నారు.


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గణేష్


గబ్బాడ ఇసుక స్టాక్ పాయింట్‌లో రాత్రి వేళ లోడింగ్

దీనిపై తహసిల్దార్ ఎల్ రామారావు వివరణ కోరగా కలెక్టర్ ఆదేశాల మేరకు 19వ తేదీ నుంచి గబ్బాడ ఇసుక పాయింట్ నుంచి ఇసుక సరఫరా జరుగుతోందన్నారు. సచివాలయ సిబ్బందిని నిరంతరం, ఉంచుతున్నామని, సిసి కెమెరాలు పర్యవేక్షణలో ఇసుక లోడింగ్ జరుగుతుందని. మైనింగ్ అధికారుల పర్యవేక్షణలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఇసుక ఇస్తున్నారన్నారు. శుక్రవారం రాత్రి ఆరు గంటల రెండు నిమిషాలకు జెసిబితో ఇసుక వేసినట్లుగా మెసేజ్ చూసి నిలుపుదల చేశామన్నారు. ఆన్‌లైన్ బుకింగ్ లేకపోవడంతో లారీలను బయటపెట్టామన్నారు. ఆ సమయంలో కొందరు వచ్చి, ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని అంటున్నారని, అటువంటిదేమీ లేదని స్పష్టం చేశారు. రాత్రి 8 గంటల వరకు అధికారులు ఉన్నారన్నారు.

హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి


తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

ప్రజాశక్తి- నక్కపల్లి : నక్కపల్లిలో ఉన్న బిసి, ఎస్సి హాస్టళ్లల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసిల్దార్ నరసింహమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల బాధ్యులు పి కృపానంద మాట్లాడుతూ నక్కపల్లిలోని హాస్టల్లో 70 మంది విద్యార్థులు ఉన్నారని, ఆ హాస్టల్లో ఆరు గదులుంటే, ఒక ఫ్యాన్ మాత్రమే ఉందన్నారు. మరుగుదొడ్లు కూడా లేవన్నారు. ప్రహరీ కూలడంతో విష సర్పాలు హాస్టళ్లోకి రావడంతో విద్యార్థులు భయందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం తాగునీటి సౌకర్యం కూడా లేదన్నారు. అధికారులు స్పందించి హాస్టళ్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు,గోపి,శివ,సతీష్ పాల్గొన్నారు

కల్లుగీత కార్మిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


అధ్యక్షుడు లొట్ల శివ

ప్రజాశక్తి -కొత్తకోట : రావికమతం మండలం కల్లుగీత కార్మిక సహకార సంఘం అధ్యక్షులుగా కొత్తకోట గ్రామానికి చెందిన లోట్ల శివ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం రావికమతంలో మండల సర్వ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తకోట, మేడివాడ, రావికమతం సొసైటీ సభ్యులందరూ పాల్గొన్నారు. అధ్యక్షునిగా లొట్ల శివ, ఉపాధ్యక్షులుగా కడవల అప్పలరాజు, కార్యదర్శిగా గేడి శ్రీను, సహాయ కార్యదర్శిగా కాకర సత్తిబాబు, కోశాధికారి గా దొడ్డి శ్రీను, సంఘం సభ్యులుగా గేడి చిన్న, కాకర సత్తిబాబు, లావేటి అప్పారావు, కాకర జమ్ము కొండ,గేడి కన్నయ్య, అను సూరి గోవిందరాజు తదితరులను ఏక గ్రీవంగా ఎన్నికున్నారు...

ఉత్సాహంగా జిల్లా స్థాయి యోగా పోటీలు



యోగాసనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యోగా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఉమ్మడి విశాఖ జిల్లాల పరిధిలో పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, గురుకులాలకు చెందిన బాల, బాలికలు యోగా పోటీల్లో పాల్గొన్నా రు. అండర్ -17, అండర్ -14 విభాగాల్లో బాల, బాలికలకు యోగా పోటీలు నిర్వహించారు. వేంపాడు హైస్కూల్ హెచ్ఎం మూర్తి రాజు, పిఇటి రామ్ కుమార్, వేంపాడు సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, గ్రామపెద్దలు అయినంపూడి మణిరాజు, సురేష్ రాజు,పల్లా రాంబాబు ఈ పోటీలను ప్రారంభించారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి 219 బాల, బాలికలు, 35 మంది పిఇటిలు హాజరయ్యారు.

విజేతలు వీరే

అండర్ -17 బాలుర విభాగంలో పి.పవన్ కుమార్, పి.యువరాజు, ఎస్.అభిరాం, ఎన్.అనిల్ కార్తీక్, ఎల్‌జి. వినయ్, జిజగదీశ్, కె.జశ్వంత్, టీ హేమ వర్ధన్, డీఎల్ నర్సింహ, ఎస్. పవన్ కుమార్ విజేతలుగా నిలిచారు. అండర్ -17 బాలికల విభాగంలో జీభవిత, కె.ప్రణతి, బీ శ్రీముఖి, కె.వెంకట వైష్ణవి, టీ శరణ్యశ్రీ, పీ శైలజ, జే యశస్విని, పీ తబిత జ్యోత్స, వై దేవి విజేతలుగా నిలిచారు. అండర్ -14 బాలికల విభాగంలో ఎస్ జాన్సీలక్ష్మి, డి.హర్షిత, బి.వైష్ణవి, ఎస్. కౌశిక, బి.యశస్విని, జె.ఇంద్రజ, ఎ.గీతిక, బి.జయశ్రీ, హర్షవర్ధిని, జి. ప్రస్న విజేతలుగా నిలిచారు. బాలుర విభాగంలో కె.వెంకట్, పి.గోపాలరావు, బి.బంగారురాజు, పి.క్రాంతి సాగర్, కె.నవనీత్, కె.సందీప్, ఎం. హర్ష, పి.నిఖిల్, ఎం.శేషగిరి, ఆర్ వినయ్ యశ్వంత్ గెలిచారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

లక్ష్మీ హ్యుందాయ్‌లో దీపావళి ప్రత్యేక ఆఫర్లు



విశాఖ నగరంలోని లక్ష్మీ హ్యుందాయ్ షోరూం


సిఇఒ డాక్టర్ వి.శ్రీనివాస్

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఆటోమొబైల్ రంగంలో 26 ఏళ్లగా విజయపథంలో దూసుకుపోతున్న లక్ష్మీ హ్యుందాయ్ రానున్న ధన త్రయోదశి, దీపావళి సందర్భంగా మరిన్ని ఉత్తమ ఆఫర్లు వినియోగదారులకు అందిస్తుందని సంస్థ సిఇఒ డాక్టర్ వి.శ్రీనివాస్ ప్రజాశక్తికి తెలిపారు. తమకు దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో 50 కి పైగా సేల్స్ అండ్ సర్వీస్ సెంటర్లు ఉన్నాయన్నారు. తమ సంస్థలో సుమారు 5 నుండి 6 వేల మంది ఉపాధి పొందుతున్నారన్నారు. వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన వాహనాలు అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా తమకు విశాఖలో సీబీఎం కాంపౌండ్, బిర్లా జంక్షన్, గాజువాక, అనకాపల్లి, విజయనగరంలలో శాఖలు ఉన్నాయని, ఇటీవల బొబ్బిలిలో అవుట్‌లెట్ ప్రారంభించామన్నారు. ఈ క్రమంలో దీపావళి ధన త్రయోదశి పురస్కరించుకొని తమ వద్ద లభించే అన్ని మోడల్‌పై అద్భుతమైన ఆఫర్లు, స్కీమ్స్ అందిస్తున్నామన్నారు.

ఈ నెలలోనే బుక్ చేసుకొని, ఈ నెలలోనే డెలివరీ తీసుకునే వినియోగదారులు ప్రతి ఒక్కరికీ 20 గ్రాముల సిల్వర్ కాయిన్ అందిస్తున్నామన్నారు. దీంతోపాటు అక్టోబర్ 31లోగా వాహనాలు కొనుగోలు చేసే వారికి స్క్రాచ్ కార్డు ద్వారా ఐఫోన్, ఎయిర్ కండిషనర్, ట్యాబ్, స్మార్ట్ వాచ్, ఇయర్ బర్డ్స్ వంటి ఇతర బహుమతులు అందించనున్నామన్నారు. వీటితో పాటు కొనుగోలుదారులకు మోడళ్లను బట్టి రూ.2 లక్షల విలువ గల ఆఫర్లను కూడా అందిస్తున్నామని తెలిపారు.

తమ అన్ని షోరూమ్లలో టెస్ట్ డ్రైవ్, డిస్ప్లే సౌకర్యం ఉందన్నారు. తమ వద్ద అత్యల్పంగా హ్యుందాయ్ ఎక్స్టర్ వాహనం రూ. 6.15 లక్షల ఎక్స్ షోరూం ధరతో లభిస్తుండగా, అత్యధికంగా హుండాయ్ టుషాన్ వాహనం ఎక్స్ షోరూం ధర రూ.44 లక్షలకు లభిస్తుందన్నారు. తమ వద్ద హుండాయ్ క్రెటా, అల్కాజర్, టుషాన్ వాహనాలు డీజిల్, పెట్రోల్ విభాగాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం హుండాయ్ అల్కాజర్ నూతన వాహనం వినియోగదారులను ఆకట్టుకుంటుందని, మాన్యువల్, ఆటోమేటిక్ విభాగాల్లో ఇది లభ్యమవుతుందని వెల్లడించారు. దీని పెట్రోల్ వేరియంట్ ఎక్స్ షోరూం ప్రారంభ ధర రూ.14,99,999 కాగా , డీజిల్ వేరియంట్ ఎక్స్ షోరూం ప్రారంభ ధర రూ.15,99,999 లభ్యమవుతున్నాయని తెలిపారు. వినియోగదారులు ఈ ఆఫర్లను వినియోగించుకొని పండగ వేళ నూతన వాహనాలను సొంతం చేసుకోవాలని తెలిపారు.

